# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 26-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:80 | పేజీలు: 4 | వెల: రూ.1/-



## 'కుబేర' టీజర్ వచ్చింది...

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున, తమిళ స్టార్ హీరో ధనుష్, నటి రష్మిక మందన్న ప్రధాన పాత్రధారులుగా రూపుదిద్దుకుంటున్న చిత్రం 'కుబేర'. విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా, చిత్ర యూనిట్ ఆదివారం 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' పేరిట ఓ ప్రత్యేక టీజర్‌ను ప్రేక్షకులతో పంచుకుంది.

## ఆ విద్యార్థుల వివరాలు నాకు కావాలి: ట్రంప్

వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విదేశీ విద్యార్థుల విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. హార్వర్డ్‌లో దాదాపు మూడో వంతు మంది విదేశీ విద్యార్థులేనని, వారి వల్ల విశ్వవిద్యాలయానికి ఆర్థికంగా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపించారు.

## 'మన్ కీ బాత్' లో 'యోగాంధ్ర-2025' ప్రస్తావన...




- ఏపీ 'యోగాంధ్ర-2025' గురించి మాట్లాడిన ప్రధాని మోదీ
- ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఏపీ సీఎం చంద్రబాబు
- యోగాంధ్ర లక్ష్యసాధనకు ప్రజలంతా ఐక్యంగా ఉన్నారు
- అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ రావాలని మోదీకి ఆహ్వానం

అమరావతి,మే25,(నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఏపీకి చెందిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమాన్ని ప్రస్తావించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'యోగాంధ్ర-2025' లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఐక్యంగా కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారుజూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ యోగా శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. వంద పర్యాటక ప్రదేశాలతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగాను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

## బెంగళూరులో మొదటి కొవిడ్ మరణం..


- బెంగళూరులో మళ్లీ కరోనా మరణం నమోదు
- రాష్ట్రంలో 38కి చేరిన యాక్టివ్ కేసులు, అత్యధికం బెంగళూరులోనే
- ఆందోళన అవసరం లేదన్న ఆరోగ్య మంత్రి దినేష్ గుండూరావు
- రద్దీ ప్రాంతాల్లో వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలని సూచన



11

## శంషాబాద్ వద్ద రోడ్డు ప్రమాదం

- రంగారెడ్డి జిల్లా శంషాబాద్ వద్ద రోడ్డు ప్రమాదం
- బెంగళూరు హైవేపై పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని ఢీకొట్టిన లారీ
- కానిస్టేబుల్ విజయ్ కుమార్ మృతి.. మరో ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలు



మే25,(నిజం చెపుతాం) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగళూరు జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ.. పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో విజయ్ కుమార్ అనే కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతిచెందారు. మరో ముగ్గురు కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స కోసం హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. విజయ్ కుమార్ శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక, గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఒక డీఏ విడుదలపై సర్కార్ యోచన...



11

### జూన్ 2 ఆవిర్భావ దినోత్సవాన సీఎం ప్రకటన చేసే అవకాశం

- ఇతర బకాయిలు, రిటైర్మెంట్ ప్రయోజనాల చెల్లింపునకు కూడా ప్రణాళిక
- ఉద్యోగుల కోసం కొత్త ఆరోగ్య పథకం ప్రకటనపై చర్చ
- ఉన్నతాధికారుల కమిటీ నివేదిక సీఎంకు త్వరలో సమర్పణ
- ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్..

**హైదరాబాద్,మే25,(నిజం చెపుతాం)**

తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఓ శుభవార్త అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులకు మేలు చేకూర్చే కొన్ని కీలక ప్రకటనలు చేయవచ్చని సమాచారం. ఈ ప్రకటనల్లో భాగంగా ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ కరువు భత్యం (డీఏ)లలో ఒకదానిని విడుదల చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అంతేకాకుండా, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఇతర బకాయిలు, పదవీ విరమణ చేసిన వారికి అందాల్సిన ప్రయోజనాలను కూడా ప్రభుత్వం అదే రోజు చెల్లించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

## మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ ఆరోపణలపై విచారణ చేపట్టాలి

### తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉంది

- మిస్ వరల్డ్-2025 పోటీల్లో మిల్లా మ్యాగీకి జరిగిన అవమానం తనను బాధించిందన్న కేటీఆర్
- ఇలాంటి వేదికలపై ఎదుర్కొన్న అనుభవాలను చెప్పేందుకు ఎంతో ధైర్యం కావాలని వ్యాఖ్య
- ఇలాంటి గడ్డపై ఓ మహిళకు అవమానకర పరిస్థితులు ఎదురుకావడం పట్ల ఆవేదన
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ పరువును, భారతదేశ ప్రతిష్ఠను మంటగలిపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.



11

హైదరాబాద్,మే25,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్-2025 పోటీల్లో మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీకి జరిగిన అవమానం తనను తీవ్రంగా బాధించిందని బీఆర్ఎస్ నేత ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇలాంటి వేదికలపై ఎదుర్కొన్న అనుభవాలను చెప్పేందుకు ఎంతో ధైర్యం కావాలన్నారు. మిల్లా ఆరోపణలపై విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సుదీర్ఘ పోస్టు పెట్టారు. "మిస్ వరల్డ్ వంటి అంతర్జాతీయ వేదికలపై స్త్రీ ద్వేషపూరిత మనస్తత్వాన్ని గట్టిగా ఎదుర్కోవడానికి చాలా ధైర్యం అవసరం. మిల్లా మ్యాగీ చాలా బలమైన మహిళ. తెలంగాణలో మీరు ఇలాంటి అవమానపూరిత పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చినందుకు నేను నిజంగా చింతిస్తున్నాను. తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉంది.


## తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

- టీజీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డి
- ఈసెట్ ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత
- మెటలర్జికల్ ఇంజనీరింగ్, బీఎస్సీ మ్యాథ్స్, ఫార్మసీలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు




11

## ఢిల్లీలో కుంభవృష్టి..



11

### రోడ్లు జలమయం, విమానాల దారి మళ్లింపు

- ఢిల్లీ, ఎన్‌సీఆర్‌లో భారీ వర్షం.. ఈదురుగాలులు
- వందకు పైగా విమానాలపై ప్రభావం..
- 49 దారి మళ్లింపు
- రోడ్లు, అండర్‌పాస్‌లు జలమయం, వాహనాలు నీట మునక

## 'బలగం' నటుడు జీవీ బాబు కన్నుమూత

- గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జీవీ బాబు
- వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు మృతి
- జీవీ బాబు మృతి పట్ల బలగం దర్శకుడు వేణు విచారం



11



## మళ్లీ వచ్చేస్తోన్న ఎన్టీఆర్ బేబీ కిట్..

- 2016లో మొదలైన ఎన్టీఆర్ బేబీ కిట్ పథకం
- 2020లో నిలిపివేసిన వైసీపీ ప్రభుత్వం



11

## పాకిస్థాన్ ఒక విఫల రాజ్యం...

### అది ఉగ్రవాదానికి అడ్డా..

- బహ్రెయిన్‌లో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌ను "విఫల రాజ్యం"గా అభివర్ణించిన ఒవైసీ
- ఉగ్రవాదానికి పాక్ ఊతమిస్తోందని, దాన్ని ఆపాలని డిమాండ్
- ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



11

హైదరాబాద్,మే25,(నిజం చెపుతాం) ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌ను ఒక 'విఫల రాజ్యం'గా అభివర్ణిస్తూ, ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ కీలక సమావేశం



11

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన కేటీఆర్, ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

- ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక సమావేశం
- కవిత లేఖ, వ్యాఖ్యలపై చర్చించినట్లు సమాచారం
- జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలపైనా మంతనాలు
- ఈ నెల 28న కేటీఆర్ అమెరికా పర్యటన

# ఆలేరు లో ఘనంగా 82వ వ్యవస్థాపక దినోత్సవం

ఆలేరు మే 25 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోనీ స్థానిక సి.పీ.ఐ కార్యాలయంలో ఆదివారం నాడు 82వ వ్యవస్థాపక దినంను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యం జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ జెండా ఎగరవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అనేక పోరాటాలు నడిప,ప్రజల కోసం ప్రజల మధ్య మాటగా నిలిచి అనేక పాటలు అందించి ప్రజలను చైతన్యం చేసింది ప్రజానాట్య మండలని చెప్పక తప్పదనీ,ఆనాడు భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాటం నడిపిన చరిత్ర మనదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో



హేమలత,అంజమ్మ,సుగుణమ్మ,వసంత,మణమ్మ,లక్ష్మి,కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

సంస్థాన్ నారాయణపురం,చిల్లాపురం,మే25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ యొక్క చెక్కులు సూర యాదమ్మ,మెరుగు వెంకన్న,చక్రపాణి,మేకల లక్ష్మయ్య,లకు ఇవ్వనైనది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల నరసింహ్మా,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం,వారి అభివృద్ధి కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పాలన సాగిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు కుక్కల నరసింహ్మా,మెరుగు జంగయ్య,పర్సగోని నరసింహ్మా,గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపెల్లి రాజు,మేకల వెంకటయ్య,బండి యాదయ్య,లింగంపెల్లి రవి,జలంధర్,వెంకటేష్,మేకల చంద్రయ్య,తదితరులు,పాల్గొన్నారు.





# యాదగిరిగుట్ట నూతన ఏసీపీ గా శ్రీనివాస్ నాయుడు బాధ్యతల స్వీకరణ

యాదగిరిగుట్ట,మే 25(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట ఏసీపీ గా పాలేగార్ శ్రీనివాస్ నాయుడు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రమేష్ కుమార్ ను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేయగా ఆయన స్థానంలో శ్రీనివాస్ నాయుడు బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ సిటీ ట్రైనింగ్ కాలేజీలో ఏసీపీగా శ్రీనివాస్ నాయుడు పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు.గతంలో యాదగిరిగుట్ట ఎస్ఐ, సీఐ గాను పనిచేశారు.




# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,మే25,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మునుగోడు క్యాంప్ ఆఫీసు నందు జూన్ 1వ తారీకు మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ,ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,పత్రిక సమావేశంలో తెలియజేశారు.ఇందులో భాగంగా 10 పదవ,12వ తరగతి అండర్ గ్రాడ్యుయేట్,డిప్లమా హోల్డర్,బి ఫార్మ,ఎం ఫార్మా,హోటల్ మేనేజ్మెంట్,డ్రైవర్స్,బీటెక్,ఎంటెక్,బిఎ,బిఎస్సి,బీకాం,పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివినటువంటి యువత యువకుల కోసం ఈ



యొక్క మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని,వారు తమ యొక్క పూర్తి విద్యార్హతలు కలిగినటువంటి సర్టిఫికెట్స్,మునుగోడు లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు రాగలరని,యువతీ యువకులకు సువర్ణ అవకాశం అని,పత్రికా ముఖంగా తెలియజేశారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దంపతులు

యాదగిరిగుట్ట,మే25(నిజంచెపుతాం)తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,అనిత కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని శ్రీవారిని కోరినట్లు తెలిపారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోటకొండూరు: మే 25(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000 - 2001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. సిల్వర్ జూబ్లీ పురస్కరించుకొని నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు యాదిరెడ్డి,ఉపాధ్యాయులు బాల గంగాధరరెడ్డి,వెంకటేశం,సత్తయ్య,రాజయ్య,అంజిరెడ్డి అప్పటి విద్యార్థులు సురపంగ శ్రీనివాస్,బోట్ల



రేష్,నాగరాజు,పాండు,రమేష్,రాజు,శేఖర్,మల్లేష్,మంజుల,మణెమ్మ, కీర్తన,బాలమని,అశోక్, ఉపేందర్,నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి

**- ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి**

**- రైతు భరోసాపై ప్రభుత్వ వైఖరిని చెప్పాలి...**

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అంజయ్య నాయక్**

డిండి మే 25, నిజంచెపుతాం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలతో పాటు ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ అన్నారు నేడు డిండి మండలంలోని గదారల్ తండా సిపిఐ గ్రామ శాఖ మహాసభకు అంజయ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై సిపిఐ జండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా విషయంలో ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి ప్రభుత్వ విధానాన్ని తెలపాలని,రైతులకు ఎన్ని పంటలకు రైతు రైతు భరోసా, ఎన్ని ఎకరాలకు వేస్తారో తేటతెల్లం చేసి రైతులకు రైతు భరోసాపై ఉన్న అపోహలను తొలగించాలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం పెట్టాలివ్వాలని అన్నారు.జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ...100 ఏళ్ల సిపిఐ ఉద్యమ ప్రస్థానంలో



ప్రజల పక్షాన నిలబడి అధికారం లేకున్నా ఉద్యమ పంతాను ఎంచుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీని అందరించాలని అన్నారు.జూన్ 10 వ,తేదీన డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో జరిగే సిపిఐ డిండి మండల మహాసభ జయప్రదం చేసేందుకు శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,మండల కార్యవర్గ సభ్యులు సోమిడి శ్రీనయ్య, గ్రామ కార్యదర్శి మూడవత్ కృష్ణనాయక్,సహాయ కార్యదర్శి మద్దు పుల్లారెడ్డి,తౌక్లపూర్ శాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూన వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన భవనం ప్రారంభోత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో : మే 25(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వాసవి కాలనీ మాస్ కుంట వద్ద ఆదివారం యాదాద్రి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం ఆధ్వర్యంలో యాదాద్రి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేసి చిస్తీ,యాదాద్రి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్ పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుండి ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేశారని,కొనుగోలు జరిగిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ చేశారని అన్నారు. రైతులు సన్న వడ్లు పండిస్తే ఐదు వందలు బోనస్ గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని అన్నారు.రైతులు పండించిన సన్న వడ్లతోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేస్తున్నామని ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మోహన్ రెడ్డి, టి.చంద్రపాల్,కోట మల్లారెడ్డి,గౌరీశెట్టి అశోక్, పసుపునూరి నాగభూషణం,మంచు కంటి భాస్కర్,గోరంటి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న లేని అనాధని పెండ్లి నిచ్చయం అయింది

**- ఆర్థిక సాయం చేసి ఆదుకోండి మెగావత్ సంగీత,సబవత్ తండ**

సంస్థాన్ నారాయణపురం,మే 25,(నిజం చెపు తాం):అమ్మా నాన్న చనిపోయారు మెగావత్ దేవ్ జి,సరోజ చిన్నతనములోనే కాలం చేశారు.కష్టకాలములో చిన్నతనము నుండి బడికి వెళ్లి ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసించి అనాధ అమ్మాయి మెగావత్ సంగీత గ్రామం,సభావాత్ తండ,మండలము సంస్థాన్ నారాయణపురం యాదాద్రి జిల్లా చెందిన అనాధ పెళ్లి తేదీ 31.05.2025 రోజున జరగబోవుచున్నది.దాతలు శ్రేయోభిలాషులు పెద్ద మనసుతో నా పెళ్లికి తమ శక్తి కొలది హార్దిక సహకారం అందించగలరని మనవి చేయుచున్నాము.






# విద్యుత్ షాక్ తో రెండుపాడి గేదెలు మృతి

**- విద్యుత్ వైర్లు తెగిపడినందున మృతి**

డిండి మే 25, నిజంచెపుతాం :డిండి మండలము తవక్లాపూర్ గ్రామంలో నేడు నూకం రమణమ్మ, నూకం పార్వతమ్మ గేదెలు మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాలకు విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి చెందడం జరిగింది.విద్యుత్ వైర్లు తెగి పడడంతో గేదేలు మేత మేస్తూ తెగిపడిన విద్యుత్ వైర్లను తాకడంతో రెండు పాడి గేదెలు చనిపోవడం జరిగింది. వెటర్నరీ డాక్టర్ మరియు విద్యుత్ అధికారులకు సమాచారాన్ని ఇవ్వడం జరిగింది.పాలు ఇచ్చే రెండు గేదెలు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు ప్రభుత్వం తమను ఆదుకొవాలని వేడుకుంటున్నారు.





# ఏం.ఏ రహీం కుటుంబానికి పరామర్శ

**- ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మే 25(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలోని స్థానిక విద్య నగర్ ఎం.ఏ రహీంను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు.ఈ



సందర్భంగా రహీం గారి మాతృ మూర్తి దినాలకు ఆయన హాజరై వారి కుటుంబానికి గణ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,ఎం.ఏ నేహాల్,తదితరులు పాల్గొన్నారు

# భారత ఆత్మగౌరవాన్ని ట్రంప్ ముందు తాకట్టు పెట్టిన మోడీ

**- పి.ఓ.డబ్ల్యూ. జాతీయ నాయకురాలు సంధ్య**






ఆలేరు మే 25 (నిజం చెపుతాం)యుద్ధం వద్దని,యుద్ధంలో గెలుపోటములు ఉండవని,యుద్ధం కేవలం మనుషుల శవాలనే మిగులుస్తుందని,యుద్ధం వల్ల పాలక వర్గాల ప్రయోజనాలు తప్ప ప్రజలకు,ఇరు దేశాలకు ఏమీ మిగలదని,ఈ దేశ ప్రజాస్వామ్యవాదులు,మేధావులు ఎంత మంది చెప్పిన వినకుండా వారిని దేశ ద్రోహులు,పాకిస్తాన్ ఏజెంట్లు అని చెప్పిన బిజెపి మోడీ ప్రభుత్వం,అమెరికా అధ్యక్షుడు ట్రంపు యుద్ధం అగిందని ఎలా ప్రకటించాడు,అందుకు మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడు.ఆ తర్వాత యుద్ధం ఆపడం దేశ ద్రోహం కాదా అని ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) జాతీయ నాయకురాలు వి.సంధ్య ప్రశ్నించారు..?అమెరికా వాడు ఆజ్ఞ వేయగానే యుద్ధం ఆపడం అనేది భారత దేశ ఆత్మ గౌరవాన్ని అమెరికా అధ్యక్షుని దగ్గర తాకట్టు పెట్టడమేనని సంధ్య స్పష్టం చేశారు.పహల్గాం ఘటన భద్రత వైఫల్యాలు,ఆపరేషన్ సింధూర్ లో దాగిన నిజాలు,మధ్యభారతంలో చేస్తున్న ఆపరేషన్ కగార్ ని వెంటనే ఆపాలనే అంశాలపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2025 మే 25న ఆలేరు కె బి ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా సదస్సు జరిగింది.ఈ సదస్సు కు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అధ్యక్షత వహించారు.అనంతరం సంధ్య మాట్లాడుతూ ప్రహల్గాం కాశ్మీర్ లోయని చూడడానికి వెళ్లిన 4000 మంది పర్యాటకులకి రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు అలసత్వం వహించిందని,పహల్గాం ఘటనలో 26 మందిని చంపిన ఉగ్రవాదులు దేశం దాటి వెళుంటే రక్షణ శాఖ ఏం చేసిందని,ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని దాని తర్వాత ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చడం కోసం యుద్ధం చేస్తామని,పాకిస్తాన్ ని లేకుండా చేస్తామని,దేశం మొత్తాన్ని యుద్ధం పేరుతో అల్లకల్లోలానికి గురిచేస్తే,ఈ దేశంలో ఉన్న ప్రజా స్వామిక వాదులు శాంతికాముకులు యుద్ధమనేది ఇరువైపులా నష్టం చేస్తుందని యుద్ధం చేయడమనే నిర్ణయం మానుకోవాలని చెప్పినందుకు వారిని దేశద్రోహులుగా పాకిస్తాన్ చైనా ఏజెంట్లుగా బిజెపి ఆర్ఎస్ఎస్ సోషల్ మీడియా యూనివర్సిటీతో ట్రోలింగ్ జరిపించిన నరేంద్ర మోడీ,ఇండియా పాకిస్తాన్ యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు ఆపుతున్నట్లుగా ప్రకటించడం దానికి మోడీ మౌనంగా ఉండడం దేశ ద్రోహానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.ఈ దేశ విదేశాంగ విధానంలో అమెరికా అధ్యక్షుడు జోక్యం చేసుకోవడం భారతదేశం కంటే ముందే యుద్ధం ఆగిందని ప్రకటించడం అంటే,పూర్తిగా భారత దేశ ఆత్మగౌరవాన్ని అమెరికా ముందు తాకట్టు పెట్టడమేనని,ఎలాంటి బీ జే పీ నేడు తిరంగ్ యాత్రకు పిలుపు నివ్వడం అంటే ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని స్పష్టం చేశారు.అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ ఎజెండా యే బీ జే పీ ఆచరణ అని,అందులో భాగమే నేడు దేశంలో నరమేధం కొనసాగుతున్నదని,రైతులు,కూలీలు అందరూ అవస్థలకు గురవుతుంటే మోడీ మాత్రం బడా కార్పోరేట్ ల సౌకర్యాలే ముఖ్యమని దేశ సంపదను లూటీ చేసి దోచి పెడుతున్నాడని ఆరోపించారు.సీపీఐ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు గోద శ్రీరాములు ఎండీ.జహంగీర్ లు మాట్లాడుతూ దేశ ద్రోహులు రాజ్యాం ఎలుతున్నారని,అందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా లేకపోవడం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించకపోవడమే అందుకు కారణమని అన్నారు.సైన్యాధికారిణి కల్నల్ ను ఉద్దేశించి మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి టెర్రరిస్టుల సోదరిని అని సంబోధిస్తూ మాట్లాడం ఎంత దుర్మార్గం,ఇదేనా దేశ భక్తి అంటే అని నిలదీశారు.విప్లవకారుల పై ప్రజా ఉద్యమాలకు మోడీ బీ జే పీ ప్రభుత్వ దమనకాండ ను తీవ్రంగా ప్రయోగించి ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు.ముస్లింలు,క్రైస్తవులు విదేశస్తులు కారు అనే విధంగా బీ జే పీ విధానాలు కొనసాగుతున్నాయని,వీటికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం ను నిర్మించి,మతోన్మాద బీ జే పీ మోడీ ప్రభుత్వం సాగిస్తున్న దేశ విద్రోహకరమైన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,జిల్లా నాయకులు మామిడాల సోమయ్య,ఆర్.సీత,కల్లెపు అడివయ్య,పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,చిర బోయిన రాజయ్య,సాదుల శ్రీకాంత్,బర్మ బాబు,మారుజోడు సిద్దేశ్వర్,మామిడాల బాల మల్లేష్,ఇక్కిరి శ్రీనివాస్,సమర సింహారెడ్డి,పద్మ శశిరేఖ,మాలోత్ సుగుణ,తమ్మడి మాధవి,సుంకె సుగుణ,దార సుగుణ,చిర బోయిన భద్రమ్మ,చిర బోయిన లక్ష్మి,బోయిన లక్ష్మి,గడ్డం ధనూజ,ఎర్ర మైసమ్మ,గడం లక్ష్మి,గడ్డం పద్మ,కొమ్మిడి లత,మాలోత్ మోతీలాల్,గడ్డం మంకయ్య, తమ్మడి రమేష్,ఎర్ర మల్లేష్, ఉచ్చంతల మల్లేష్,శికిలం కుమార స్వామి,షికిలం వెంకటేష్,బాలరాజు,ఎం.మధు,ఎం.బానుచందర్,ఎం.మహేష్, ఊరడి రామ చంద్రు,ఎస్.కె.లతీఫ్,చెక్క వెంకటేష్,ఎం. ఏ. ఎగ్బాల్,దూపటి వెంకటేష్,గొట్టిపాముల శ్రీనివాస్ రాజు,వడ్డేమాన్ బాలరాజు,దార యాదగిరి,దార భాస్కర్,కుర్రి మార్కండేయ,కొమ్మిడి గోపాల్ రెడ్డి,కల్లెపు చంద్రయ్య,కల్లెపు నిశాంత్, కల్లెపు నరసింహులు, సిద్ధంకి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



మునుగోడు మే 25 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రనికి చెందిన పందుల గాలయ్య ధనమ్మ కుమారుడు పందుల నరసింహ మొన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వాయి వెంకట్ రెడ్డి, మరియు మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, అయితవోని విజయ గౌడ్, రాము సారు, పందుల సురేష్, పందుల పాపయ్య, మార్త మోహన్ రెడ్డి, గజ్జల బాలరాజు గౌడ్, జిట్ట గోని మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది...

# ఫాదర్ మరయ్యకు ఘనంగా వీడ్కోలు



హుజూర్ నగర్ మే 25 నిజం చెపుతాం న్యూస్ క్యాథలిక్విశ్వాసులు క్రీస్తు చూపిన సన్మార్గంలో నడుస్తూ దైవచింతనతో పాటు,తోటి వారి పట్ల ప్రేమ,క్షమా గుణాలను కలిగి ఉండాలని పూర్వ విచారణ గురువు ఫాదర్ మరయ్య అన్నారు.ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చ్ లో ఫాదర్ మరయ్య వీడ్కోలు కార్యక్రమాన్ని నూతన విచారణ గురువు ఫాదర్ సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ మరయ్యకు విచారణ సభ్యులు అంగులీకమును బహుకరించారు. తదుపరి శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు జీవితం క్రీస్తు సేవకే అంకితమని అన్నారు.గత ఏడు సంవత్సరాలుగా హుజూర్ నగర్ విచారణలో తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నూతన గురువు సాగర్ కు కూడా తమ తోడ్పాటును,సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిస్టర్స్ జ్ఞాన సుందరి,పుష్ప, కేథలిక్ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక





హుజూర్ నగర్ మే 25 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపం నందు పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పట్టణ పద్మశాలి కమిటీ అధ్యక్షులుగా బొడ్డు గోవిందరావు ను నియామకం చేయడమైనది. ఈ యొక్క అధ్యక్షు ఎన్నిక భవన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నిక కాబడింది కమిటీ సభ్యులు కూడా త్వరలో ప్రకటిస్తామని కొత్తగా నియమితులైన అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ పట్టణంలోని పద్మశాలి యొక్క అభివృద్ధికి సంఘ అభివృద్ధికి కళ్యాణ్ మండపాన్ని బలోపేతం చేస్తూ అందరిని కలుపుకుంటూ ఐక్యంగా నడిచే విధంగా అంతేకాకుండా పట్టణంలోని ఉన్న భవనాన్ని అన్ని ఆధునిక సదుపాయాలతో మౌలికమైన వనరులు కల్పిస్తూ సంఘాన్ని ముందుకు తీసుకోవాలని నా వంతుగా నా కమిటీ సభ్యుల సహకారంతో భవన కమిటీ యొక్క ఆధ్వర్యంలో ముందుకు నడుస్తూ దాన్ని అభివృద్ధి చేయడానికి నా యొక్క కృషితో అభివృద్ధి పదంలో నడుపుతానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు టౌన్ పద్మశాలి కుల బాంధవులు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది

# నిజామాబాద్ అమ్మాయికి గోల్డ్ మెడల్స్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లాకు చెందిన మిట్టపల్లి రిత్విక స్విమ్మింగ్ పోటీల్లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించింది.ఇవాళ సికింద్రాబాద్లో జరిగిన సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రిత్విక 78వ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. జూన్లో భువనేశ్వర్లో జరిగే నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్-2025 పోటీల్లో రిత్విక పాల్గొంటుందని రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.

# నందనం తాటి నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

**- మాజీ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్**






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మే 25(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో తాటి నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించి మీడియాతో మాట్లాడిన..మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిగత ప్రభుత్వంలో ఏడు కోట్ల రూపాయలతో నిర్మించిన తాటి నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రస్తుత రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి సందర్శించి వెంటనే ప్రారంభించాలని ఇక్కడ స్థానిక గౌడ కులస్తులకు ఈ ఉత్పత్తి కేంద్రంలో ఉద్యోగాలు కల్పించి ఈ తాటి నీరా ఉత్పత్తుల కేంద్రానికి బొమ్మగాని ధర్మం భిక్షం గౌడ్ పేరు పెట్టాలి,జూన్ 2 వరకు ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కల్లుగీత కార్మిక పారిశ్రామిక రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్,మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,ఏవి.కిరణ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్,పడమటి మమత, తుమ్మల వెంకట్ రెడ్డి, కడమంచి ప్రభాకర్ జక్కా రాఘవేందర్ రెడ్డి,పలుసం రమేష్ గౌడ్,మట్ట ధనుంజయ గౌడ్,ర్యాకల శ్రీనివాస్,రాంపల్లి నాగేష్ గౌడ్,పడాల వెంకటేశ్వర్లు, బత్తిని కుమార్ గౌడ్, బబ్బూరి పెద్ద నరసింహ గౌడ్,కూనూరు అంజయ్య గౌడ్,కాసుల రామ నర్సయ్య గౌడ్,భువనగిరి లాలయ్య గౌడ్,అజీమ్ ఎలిమినేటి విట్టల్ రెడ్డి, చింతల దేవేందర్ గౌడ్, పిన్నింటి మధుమోహన్ రెడ్డి,జనగాం మహేష్, సిలువేరు మధు,సుర్వి సంపత్ గౌడ్,నీల భరత్ గౌడ్,ములుగు నాగరాజు, మోదపు జీవన్ గౌడ్,మోత్కుపల్లి అజయ్,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**- టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం అందచేసిన బడేసాబ్**



సంస్థాన్ నారాయణపురం,మే 25,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గాంధీ భవన్ లో తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు.అనంతరం మహేష్ కుమార్ గౌడ్ తో బడేసాబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి తుర్క కాశ కార్మికుల కీలక పాత్ర పోషించిందనీ ప్రజా పాలనలోనైన మా కార్మికుల సమస్యల్ని ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అతి పేదరికంలో మగ్గుతున్న కార్మికులు ఎవరైనా ఉన్నారు అంటే అది తుర్క కాశ కార్మికులే అని అన్నారు.మండే ఎండలో బ్రతకలేక బండలు కొట్టుకుంటూ ప్రమాదాలకు గురవుతూ జీవనం కొనసాగిస్తు కుటుంబాన్ని పోషిస్తున్నారనీ, మా బ్రతుకులు మారాలంటే మాకు ప్రత్యేక తుర్క కాశ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా కార్మికులు అభివృద్ధికి కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా రాబోయే రోజుల్లో శాసన మండలి సమావేశాలలో తుర్క కాశ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా కార్మికుల పక్షాన నిలబడి మీ గొంతు బలంగా వినిపించాలి అని మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేశారు.అనంతరం టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని బడేసాబ్ కి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జానీ,సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ మౌలిక వసతులపై సమీక్ష సమావేశం

**- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు.**

నేరేడుచర్ల మే, 25(నిజం చెపుతాం న్యూస్):వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల మౌలిక వసతుల కల్పనకై వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల పాలకవర్గ చైర్ పర్సన్ శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి పాలకమండలి సభ్యులతో తేదీ:25.5.2025 ఆదివారం నాడు నీటిపారుదల పౌరసరఫరాల శాఖల మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమీక్షలో కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పాల్గొనడం జరిగింది. సమీక్ష సమావేశంలోఈ క్రింద తెలుపబడిన మౌలిక వసతుల కల్పనకై గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు ని కోరనైనది,నేరేడుచర్ల మార్కెట్ యార్డ్ వద్ద బోర్ వెల్,నేరేడుచర్ల మార్కెట్ యార్డ్ కు సీసీ రోడ్డు %ం% సీసీ ప్లాట్‌ఫారమ్, మార్కెట్ యార్డ్‌కు టవర్ లైట్లు,మార్కెట్ యార్డ్‌కు యార్డ్ విద్యుదీకరణవీధి దీపాలతో కూడిన విద్యుత్ స్తంభాలను అందించడంనేరేడుచర్ల మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న కార్యాలయ భవనంపై ఫర్నిచర్‌తో కూడిన చైర్మన్ చాంబర్‌తో పాటు కమిటీ సమావేశ హాల్ నిర్మాణం. ఈ సమావేశంలో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కొడాలి పటయ్య యలం చెరువు బాల్ రెడ్డి,నల్లమల్ల రాకేష్, మచ్చ శ్రీను,అని రెడ్డి మధుసూదన్ రెడ్డి, అందే రామకృష్ణ పగిడిపాటి సైదిరెడ్డి, బాండవత్ శ్రీను,దండ సంజీవరెడ్డి జిల్లా మార్కెటింగ్ అధికారి సూర్యాపేట, నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ పాల్గొనడం జరిగింది.



# జహీరాబాద్ లో జరిగిన రేవంత్ రెడ్డి మీటింగ్ అట్టర్ ఫ్లాప్:మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 25(నిజం చెపుతాం)నారాయణఖేడ్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డీ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ. జహీరాబాద్ నందు శుక్రవారం రోజున వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరై అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించడం జరిగింది కానీ అవి అన్ని కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినది కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కొత్తగా సంగారెడ్డి జిల్లాకు ఎలాంటి నిధులు తీసుకురాకుండా వారి డబ్బా కొట్టుకోవడానికి మాత్రమే వచ్చారన్నారు ముఖ్యంగా మహిళలకు 2500 ఇవ్వలేదు కళ్యాణ్ లక్ష్మి పథకం ద్వారా ఉన్న ఒక లక్ష రూపాయల కఠినంగా ఒక తులం బంగారం ఇవ్వలేదు పెన్షన్ దారులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4 000 వేలు ఇస్తామని ఇవ్వలేదు వికలాంగులకు 6000 ఇస్తామని ఇవ్వలేదు ఎలాంటి కొత్త పనులు ప్రారంభించకుండా పాత నిధులకు తోటే నిర్మించినటువంటి వాటిని ప్రారంభించి మేము అని ప్రగల్బాలు చెప్పుకొస్తున్నారు ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఎలాంటి నిధులు కూడా ఇవ్వడానికి ముఖ్యమంత్రి శుభకంగా లేరు అనేది ఆ సభాముఖంగా తెలుస్తుంది ఎందుకంటే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అడిగిన నిధులకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ ప్రయత్నం చేస్తాము అని తెలిపినారు కానీ నిధులు మంజూరు చేస్తానని ఎలాంటి హామీ ఇవ్వలేని ముఖ్యమంత్రి నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ఇక్కడున్న ఎమ్మెల్యే, ఎంపీ మరి ఇంకేంటి ఇంకా ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తారు ప్రజలు గమనించాలన్నారు ముఖ్యంగా ముఖ్యమంత్రి కనీసం స్టేజి మీద మాట్లాడ్డానికి కూడా అవకాశం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ మాకు ముఖ్యమంత్రికి మంచి సన్నిహితమని మాయమాటలు చెప్పి



ప్రజలను మోసం చేస్తున్నారు కానీ నారాయణఖేడ్ నియోజకవర్గానికి కానీ నారాయణఖేడ్ మున్సిపాలిటీ గాని ఎలాంటి అభివృద్ధి నిధులు తెచ్చిన పాపానా పోలేదు ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలని సిర్గాపూర్ వాసర్ దగ్గర శంకుస్థాపన చేసినప్పటికీ ఎలాంటి నిధులు మంజూరు కాలేదు పనులు ప్రారంభం కాలేదు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నవోదయ పాఠశాలను జిల్లాకు మంజూరు చేయగా ఎంపీ చొరవ తీసుకోక పోవడం తోఆందోళ నియోజకవర్గానికి నవోదయ పోవడం చాలా బాధాకరమన్నారు నిండు సభలో అందరికీ మాట్లాడడానికి సమయం ఇచ్చే ముఖ్యమంత్రి నారాయణఖేడ్ ఎమ్మెల్యే కు అవకాశం ఇవ్వలేదంటే వారికి అక్కడ ఎలాంటి స్థానం ఉందో అర్థం చేసుకోవాలన్నారు బసవేశ్వర సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే చేసిన పనులు తప్ప కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, నాయకులు లక్ష్మణ్ నాయక్, ఉబేడ్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

# నిజామాబాద్: హెూటల్ లో అగ్నిప్రమాదం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగరంలో బస్ స్టాండ్ వద్ద ఉన్న సాయి మెస్ టిఫిన్ సెంటర్ లో ఆదివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఉదయం టిఫిన్ సెంటర్ కిచెన్ లో మంటలు అంటుకున్నాయి. సమయంలో కస్టమర్లు లేకపోవడం ఎలాంటి ఘటన జరగలేదు. టిఫిన్ సెంటర్, కిచెన్ ఇరుకు ప్రాంతంలో ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ లు వచ్చి మంటలను అర్పాయి.

# మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి సిద్ధం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లాలో పౌర సరఫరాలశాఖ అధికారులు రేషన్ బియ్యం పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలో మొత్తం 26, 217 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అవసరమని భావిస్తున్నారు.జూన్ 1 నుంచి 30వరకు పంపిణీ చేస్తారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తెలిపారు. జిల్లాలోని 759 రేషన్ దుకాణాల ద్వారా 4, 02, 154 కార్డుదారులకు జూన్ 1 నుంచి 30 వరకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయనున్నారు.

# నిజామాబాద్ నగర పద్మశాలి ఎన్నికలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగర పద్మశాలి ఎన్నికలు రసవత్తరంగా మారాయి. నగర పద్మశాలి సంఘం అధ్యక్షులు, కార్యదర్శి కోసం ముగ్గురు పోటీ చేయగా రెండు ఫ్యానల్ పోటీలో ఉన్నాయి. నగరంలో 5320 ఓట్లు ఉన్నాయి. ఎన్నికల కోసం పోటాపోటీ పడుతున్నారు. ఈ ఎన్నికలు సాయంత్రం వరకు కొనసాగనున్నాయి. రెండు ఫ్యానల్స్ ఎన్నికల బూత్ వద్ద ఓట్ల కోసం అభ్యర్థిస్తున్నారు.

# నిజామాబాద్ పద్మశాలీ సంఘ ఎన్నికల అప్డేట్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగర పద్మశాలీ సంఘ ఎన్నికలు ఇవాళ జరిగాయి. ఈ ఎన్నికల ఓటింగ్లో 74.68 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి, న్యాయవాది గంగా ప్రసాద్ తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ జరిగింది. మొత్తం 68 తర్పలకు సంబంధించి 5,245 ఓట్లకు గాను 3,917 ఓట్లు పోలయ్యాయని వివరించారు. సాయంత్రం 6 గంటల తరువాత ఓట్ల లెక్కింపు మొదలవుతుందని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 25(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం కల్హేర్ మండల పరిధిలోని బిబి పేట్ గ్రామ ఆప్తులు బేగారి శోభా గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 25000 రూపాయలు,అంజి రెడ్డి గారి సిఎంఆర్ఎఫ్ చెక్కు 20000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు సంగన్న న్యాయవాది, బండారి సాయిలు ఎస్సి సెల్ నాయకులు,మల్లేశం మాజీ ఎంపీపీ, సంగమేశ్వర సెట్, అంజయ్య మాజీ సర్పంచ్, సంగయ్య మాజీ ఉప సర్పంచ్,రాజు నాయక్ మాజీ ఎంపిటిసి,తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

## - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 25( నిజం చెపుతాం)సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని లిఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చశారు.ఈ సందర్భంగా ఆకునూరి రాణి 55 వేలు,రాములు 47 వేలకోకొండ స్వప్న 55 వేలుసాయి రెడ్డి మౌనిక రెడ్డి 60 వేలు తయార బేగం 37 వేలుజెట్రిపోతుల బాలరాజు 60 వేలురావుల అశోక్ కుమార్ 47 వేలుచొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ,మల్లాపూర్,చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మి, కాప్రా



సాయి గౌడ్, రాజేష్ ముదిరాజ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు , ఈగ ఆంజనేయులు ముదిరాజ్ , తుమ్మల దేవి రెడ్డి,ఆకిటి ఆగం రెడ్డి, నెమలి అనిల్, విట్టల్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, కుసంగుల సతీష్ ముదిరాజ్, అల్వాల్ భాస్కర్, అలుగురా అనిల్, జనగాం రామకృష్ణ, విజయ్, సతీష్ సత్యనారాయణ, పూజారి హనుమంతు, అమర్, సత్యం,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# "గ్యాస్పల్" చర్చ్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 25 (నిజం చెపుతాం)ఉప్పల్ శాంతి నగర్ లో నూతనంగా నిర్మించిన గ్యాస్పల్ చర్చ్ ను ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి.ప్రపంచ దేశాలకు చెందిన దేవుడు యేసు ప్రభువు అని పరమేశ్వర్ రెడ్డి అన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేవుని సందేశం మనకు ఎల్లప్పుడూ మంచిని బోధించడానికే క్రీస్తు వాక్యం ఉందని, మనిషి సన్మార్గంలో నడిచే విధంగా బైబిల్ బోదిస్తుందన్నరు.ఇక్కడ చర్చ్ నిర్మించడం మనందరికీ ఆశీర్వాదకరమని అన్నారు.అన్ని మతాలను గౌరవించి ఎవరి దేవుడిని వారు స్వేచ్ఛగా, భక్తి శ్రద్ధలతో ఆరాధించే వాతావరణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనకు కల్పించారని అన్నారు.కార్యక్రమంలో గ్యాసపాల్ చేర్చి పాస్టర్ దైవజనులు రవికుమార్, దైవజనులు తిక్క శశిరాజు



,అల్వాలా జైరాజు , తిక్క ప్రకాష్, అల్వాలా భాస్కర్, ఇజాక,డ్యాని,డేవిడ్ అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ, నోముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్యం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 25 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం గురువు పావని శ్రీలత ప్రసాద్ శిష్యబృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రంగ పూజ, విన్నపాలు, పుష్పాంజలి, ఇదిగో భద్రాద్రి, శాంకరి శంకరుడు, నమశ్శివాయ, హిమగిరి , రామాయణ శబ్దం మొదలైన అంశాలను విముక్త, సుహాని, నిధ్విక, శాన్వి, చైత్ర, జెశ్విత , దేవి లత, మాధవి, అనుశ్కయా, ఆధ్య, తరుణీ, అడవిత, సమన్విత, హంసిని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 25(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజక వర్గం మనుర్ మండల పరిధిలోని బోరంచ గ్రామం లో ఆదివారం రోజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బోరంచ గ్రామం నేను పుట్టి పెరిగిన గ్రామం నా విద్యాబ్యాసం కూడా ఇక్కడి నుండి మొదలయ్యిందని వారు గుర్తుచేశారు,బాబా సాహెబ్ అంబేద్కర్ అందరి వాడు వారు అణగారిన వర్గాల నుండి వచ్చినవారు అని వారికి వారి కష్టాలు అన్ని తెలుసని అందుకనే అణగారిన వర్గాల ప్రజల కోసం రాజ్యాగాన్ని రచించారని రిజర్వేషన్లు తెచ్చి ఎంతో మంది జీవితలో వెలుగులునింపారని ఈ సందర్భంగా వారు అన్నారుఅంబేద్కర్ గారిని స్పూర్తిగా తీసుకొని యువకులు ముందుకెళ్లాలని మంచి విద్య ఉపాధి అవకాశాలు పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు ముఖ్యంగా మహిళలలు డిగ్రీ పూర్తి అయ్యే వరకు వారికి వివాహాలు చేయొద్దని వారి తల్లి తండ్రులు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు అనంతయ్య రిటైర్డ్ టీచర్, మాక్సుద్, దుర్గ ప్రసాద్, సంగన్న న్యాయవాది, గుండు పాటిల్,గుర్రపు మచ్చేందర్, మారుతి,దీపక్ రెడ్డి, అఖిలేశ్ రెడ్డి, మల్లప్ప,దిలీప్ రెడ్డి,శ్రీకాంత్, ఆనంద్ జై భీమ్ ఆర్మీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్లో హరీష్ రావు సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 25 (నిజం చెబుతాం)మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్,ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, బండారి లక్ష్మారెడ్డి మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీతా, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీ.దేవీప్రసాదరావులు హాజరయ్యారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తెలంగాణ భవన్లో హరీష్ రావు సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 25 (నిజం చెబుతాం)మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్,ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, బండారి లక్ష్మారెడ్డి మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీతా, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీ.దేవీప్రసాదరావులు హాజరయ్యారు.




# అక్రమంగా తరలిస్తున్న మొరం ట్రాక్టర్లు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం చెపుతాం) మే25నిజాంసాగర్ మండలంలో నిజాంసాగర్ గ్రామ శివారులో పట్టుకున్న మొరం ట్రాక్టర్లను ఆదివారం రోజున నిజాంసాగర్ పోలీస్ సిబ్బంది ఆరు ట్రాక్టర్లు ను ఒకటి జెసిపి %ం17 ా%6843 మరియు ఓవర్ ఫుల్ లోడుతో రెండు ట్రాక్టర్లను పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు పోలీస్ స్టేషన్ కి ట్రాక్టర్లను జెసిపిని తరలించినారు మరియు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ ఏ అనుమతులు లేకుండా అక్రమంగా మొరము మట్టి గాని ఇసుక గాని తరలించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు




# నగల్గిద్దలో విరాట్ విశ్వకర్మ గాయత్రీ దేవి దేవాలయం 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 25(నిజం చెపుతాం)నాగల్ గిద్ద మండల కేంద్రంలో విరాట్ విశ్వకర్మ గాయత్రీ దేవి వారి మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆదివారం హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మాజీ సర్పంచ్ నర్సప్ప,మాజీ ఎంపిటిసి నందు పటేల్,మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్,గ్రామ పార్టీ అధ్యక్షులు దన్ను పటేల్,శ్రీధర్ పటేల్, దిగంబర్, రమేష్, వైజ్యానాథ్, రాము,ధనరాజ్ పటేల్, తదితరులు ఉన్నారు.

# 'మార్కెట్ యార్డుల్లో వారం రోజుల తరబడి జోన్న రైతుల పడి కాపులు

**- అమ్మకానికి వచ్చిన రైతులకు మార్కెట్ అధికారులు పట్టింపు లేదు.**

ఇచ్చోడ మే 25,(నిజాం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మార్కెట్ లో పగలనకా రాత్రి అనకా ఆరు కాలాలు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు మార్కెట్ కార్యాలయానికి వస్తే పండించిన పంటను కొనడానికి అధికారులు సవ లక్ష కొర్రీలు పెడుతూ రైతులను నానా అవస్థలకు గురిచేస్తున్నారు. రోజుల తరబడి రాత్రనకా పగడానకా వారి కుప్పల వద్ద ఉంటున్నప్పటికీ మార్కెట్ సిబ్బంది మాత్రం తేమ పేర్లతో పండించిన పంటను తీసుకోకుండా నానా అవస్థలకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పంట చేతికి వచ్చిన తరువాత పంట చేన్లలో తమ పండించిన పంటను ఆరబెట్టి మార్కెట్ కార్యాలయానికి అమ్ముకోవడానికి తీసుకొచ్చినప్పటికీ రైతుల వద్ద నుంచి తీసుకోవాల్సిన ఇక్కడ ఉన్న నాన్న అవస్థలకు గురిచేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకపక్క నాలుగు రోజులు వర్షం కురుస్తున్న తమ అమ్ముకోవడానికి తీసుకు వచ్చిన పంట మార్కెట్ కార్యాలయంలో తడిసి ముద్ద అవుతున్నప్పటికీ అధికారులు మాత్రం తీవ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తమ ఎంత బతిమిలాలి కూడ వారు తమ పంటను తీసుకోకుండా నిర్లక్ష్యంగా





# 6వ సారి కరాటేలో వరల్డ్ రికార్డ్ సాధించిన అక్కాచెల్లెళ్లు!

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 25 ( నిజం చెబుతా%శీ%)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గత 11 ఏళ్లుగా వరుసగా ప్రతి బేసి ఏడాదికి కరాటేలో ప్రత్యేకమైన వరల్డ్ రికార్డ్ సృష్టిస్తున్న అక్కాచెల్లెళ్లు ఈ ఏడాది కూడా మరో చరిత్రను సృష్టించారు.ఈ వరల్డ్ రికార్డ్ ని జి.వి.ఆర్. కరాటే అకాడమీ, నారాయణగూడ వేదికగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రదర్శించారు.డిగ్రీ చదువుతున్న జి.అమృతరెడ్డి, జి.ఘణ సంతోషినీరెడ్డి అక్కాచెల్లెళ్లు.కేవలం 9:36 నిమిషాల్లో 121 ఆత్మరక్షణ మెలుకువలను 11 విభాగాల్లో ప్రదర్శించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్,లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో స్థానంసంపాదించారు.గమనించదగ్గ విషయం ఏమిటంటే,అసలైన లక్ష్యం 11 నిమిషాలు కాగా, వారు దాన్ని కేవలం 9:36 నిమిషాల్లోనే పూర్తి చేసి అద్వితీయ ప్రతిభను నిరూపించారు.ఈ అక్కాచెల్లెళ్లు గతంలోనూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరుసగా 2015 నుండి నేటి వరకు వరకు ప్రతి బేసి ఏడాది ఒక కొత్త రికార్డు చేస్తూ వచ్చారు. 2025తో కలిపి ఇది 6వ ప్రపంచ రికార్డు,అదే ఈ ఘనతకు ప్రత్యేకతను ఇస్తోంది.ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ రికార్డును,లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి లయన్స్ విజయలక్ష్మి ధృవీకరించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథులుగా హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత యాదవ్, మోండా మార్కెట్ కార్పొరేటర్ పొతం దీపిక,సమాచార హక్కు మాజీ కమిషనర్ ఖలీల్ ఉద్దీన్, వివేక్ హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని అక్కా చెల్లెల్లకు అభినందనలు తెలిపారు.జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ "ఇలా ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు వరుసగా ఆరు సార్లు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరల్డ్ రికార్డులు చేయడం అసాధారణమైన విషయం" అని అన్నారు.ఈ విజయాన్ని గౌరవిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, మాస్టర్లు విద్యార్థులు ఘనంగా సంబరాలు నిర్వహించారు.



# నలుగురి పైన కేసు నమోదు నకిలీ విత్తనాలు పట్టివేత..

ఇచ్చోడ,మే 25,(నిజం చెపుతాం న్యూస్) నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇచ్చోడ మండలం లోని ఇస్లాం నగర్ గ్రామానికి చెందిన నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నాడని ముందస్తు సమాచారం వరకు ఇంటిలో తనకి నివసించిన 9 నకిలీ పత్తి విత్తనాల ట్రస్కు సిబ్బంది పట్టుకున్నట్లు డి ఏ ఓ తెలిపారు. గజనందును విచారించగా కోకాస్ మనూర్ గ్రామానికి చెందిన కండ్లి శివకుమార్, రవీంద్రలకు విక్రయించినట్లు నకిలీ పత్తి విత్తనాలు ఆయన పేర్కొన్నారు. ఇచ్చోడ మండలంలోని ముక్కురా(బి) గ్రామానికి చెందిన అడవ్ రవికాంత్ పత్తి విత్తనాల ప్యాకెట్లు మహారాష్ట్ర నుండి తీసుకువచ్చి జగన్ గజనందు శాఖలతో అమాయక రైతులకు విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆడావ్ రవి కాంతు పరార్ లో ఉ న్నట్లు, ఆయన పేర్కొన్నాడు. ఆదేవ్ గజనంద్, కొత్తపెల్లి రవీందర్, శివకుమార్, కోటపెల్లి రవీందర్, ఆడవ్ రవికాంత్ పైన కేసు నమోదు చేసినట్లు డీఏఓ తెలిపారు.

# రోడ్డు ఇలా ఉంటే స్కూల్‌కి ఎలా వెళ్లాలి

**- రోడ్డుని చూసి విద్యార్థులు ఆవేదన.**
**- గత 30 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని రోడ్డు**

లోకేశ్వరం,మే 25 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని గడ్ చందా నుండి బామ్ని కే గ్రామానికి వెళ్లే లింకు రోడ్డు గత నాలుగు రోజుల కురుస్తున్న వర్షానికి బురద మయంగా మారింది. గడ్ చందా గ్రామం లో గల హై స్కూల్ కి వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డు ద్వారానే నడుచుకుంటూ స్కూల్ కి వెళ్తారు.వచ్చే నెలలో స్కూళ్లు ప్రారంభం కానుండడంతో విద్యార్థులలో ఆవేదన ఎక్కువైపోతుంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ కంపలు, మోకాళ్ళ లోతు ఉండే గుంతలలో విద్యార్థులు నడుచుకుంటూ ప్రతి సంవత్సరం గడ్ చందా హై స్కూల్ కు వెళ్తుంటారు. వర్షాకాలం మొదలు కాక ముందే రోడ్డు ఈ విధంగా ఉంటే వర్షాకాలంలో ఏ విధంగా ఉంటుందోనని విద్యార్థుల తల్లిదండ్రుల సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా బాగు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.



# ఉగ్రవాదాన్ని, నక్సల్స్‌ను అణిచివేస్తాం: ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25 (నిజం చెపుతాం):-మాన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ లోని మార్వాడిగల్లీ బూత్ నెంబర్ 43 బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నరేంద్రమోదీ సందేశాన్ని విక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరేంద్రమోదీ జాతిని ఉద్దేశించి గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిన వీరత్వానికి ప్రపంచదేశాలు అశ్చర్యపోయాయి అన్నారు. ఆపరేషన్ కాగర్ తో 2026 మార్చ్ లోపు దేశంలో నక్సలిజాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.




# అభివృద్ధికి ఆకార్షితులై పార్టీలో చెరిక...





**- ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముండే గణేష్**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున అభివృద్ధి చూసే వరుసగా చేరికలు - ఆడే గజేందర్**
**- పార్టీ కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న ఆడే గజేందర్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి మే 25 ( నిజం చెపుతాం ) : గుడిహత్నూర్ మండల లో బిజెపి పార్టీ కి బిగ్ షాక్ తగిలింది బీజేపీ పార్టీ గుడిహత్నూర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముండే గణేష్ మరియు ఆయనతో పాటు నాయకులు శివ దాస్ కరాడ్ సోకేవాడ్ అంగాదే కనక నారాయణ గేడం బాబా రావ్ కుసం మాణిక్ రావు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నార ఈ సందర్భంగా మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముండే గణేష్ మాట్లాడుతూ బిజెపి బిఅర్ఎస్ ఒక్కటేనని బిజెపి మాటలు తప్ప ఏమీ లేవని అదేవిధంగా గతంలో కేసీఆర్ ప్రభుత్వం కేవలం సర్వేల పేరిట ప్రజలను మోసం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా ప్రజలకు రేషన్ కార్డులు మరియు ఇండ్లు 500 కు గ్యాస్ సిలెండర్ 200 ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలు అమలు చేస్తుండడం చూసి రేవంత్ రెడ్డి పాలన నచ్చడంతో పాటు ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందిస్తున్న కృషిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శీలా మాజీ ఎంపీటీసీ ఆకతి రవి సీనియర్ నాయకులు బాలాజీ పటేల్ ససనే మాధవ్ కరడ్ బ్రహ్మానందం రాందాస్ మాజీ సర్పంచ్ మారుతి మాజీ సర్పంచ్ సుశీల్ మహేందర్ సమీర్ విష్ణు రాథోడ్ రమేష్ సుభాష్ మల్లారి గణేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నిజామాబాద్ అమ్మాయికి గోల్డ్ మెడల్స్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25 (నిజం చెపుతాం):నిజామాబాద్ జిల్లాకు చెందిన మిట్టపల్లి రిత్విక స్విమ్మింగ్ పోటీల్లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించింది.ఇవాళ సికింద్రాబాద్లో జరిగిన సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రిత్విక 78వ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. జూన్లో భువనేశ్వర్లో జరిగే నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్-2025 పోటీల్లో రిత్విక పాల్గొంటుందని రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.




# నకిలీ విత్తనాలు పట్టివేత..

ఇచ్చోడ,మే 25,(నిజం చెపుతాం న్యూస్) నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇచ్చోడ మండలం లోని ఇస్లాం నగర్ గ్రామానికి చెందిన నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నాడని ముందస్తు సమాచారం వరకు ఇంటిలో తనకి నివసించిన 9 నకిలీ పత్తి విత్తనాల ట్రస్కు సిబ్బంది పట్టుకున్నట్లు డి ఏ ఓ తెలిపారు

# దళిత రత్న అవార్డు స్వీకరించిన రేవెల్ల రాజేష్



శేరిలింగంపల్లి, మే 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవము 2025 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ (జయంతి ఉత్సవాల కమిటీ) ఇటుక రాజు మాదిగ, అలాగే తెలంగాణ రాష్ట్ర 57 ఉపకులాల ఐక్యవేదిక అధ్యక్షుడు చింతల రాజలింగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దళిత రత్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గము నుండి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రేవెల్ల రాజేష్ ని ఎంపిక చేయడం జరిగింది, కుల పరంగా జాతి పరంగా, వర్ణ వివక్ష లేకుండా రాజకీయపరంగా తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్తూ, ప్రజలకు చేదోడుగా వాదోడుగా ఉంటూ, అనేకమైనటువంటి ప్రజా సంకల్ప యాత్రలలో పాల్గొని ఆయన చేసిన పనులను ప్రశంసిస్తూ, అభినందిస్తూ, తన పనిని గుర్తిస్తూ, యావత్ తెలంగాణ రాష్ట్ర మాల,మాదిగ, దాని ఉపకులాల యొక్క ఆధ్వర్యంలో, దళిత రత్న అవార్డు వారికి అందివ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఇటుక రాజు మాట్లాడుతూ (వర్కింగ్ చైర్మన్) యువత జాతి కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూనే సమాజాన్ని మేల్కొల్పాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది ఉపకులాల నాయకుడు చింతల రాజలింగం మాట్లాడుతూ రాబోయే రోజులలో ఉపకులాల చైర్మన్ పదవిని కాంక్షించి ప్రజలకు మేలు చేసే విధంగా ముందుకు నడవాలని ఆయన కోరారు. రేవెల్లె రాజేష్ మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ఇనాం భూములున్న పట్టేదారులు జర భద్రం



మాడ్గుల మే 25 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని 33 గ్రామ పంచాయతీలలో ఇనాం భూములున్న పట్టేదారులు కౌలుకు ఇస్తే జర భద్రమని ఇనాం భూములున్న అనుభవజ్ఞులైన పట్టేదారులు మండలంలో అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. ఇనాం భూములున్న పట్టేదారులు కౌలుకు ఇస్తే కౌలు రైతులు కొంతమంది అధిక తెలివి ఉపయోగించి రెవెన్యూ అధికారుల అండదండలతో పొజిషన్ సర్టిఫికెట్లు సంపాదించుకొని ఆ సర్టిఫికెట్లతో కోర్టులను ఆశ్రయించి ఆ భూములపై అనుకూలంగా తీర్పులు తెచ్చుకొని ఆ భూములు మావే అని చలామణి అవుతూ అసలైన ఇనాముదారులను ఇబ్బందులకు గురి చేయడంలో మన మాడ్గుల మండలంలోని ఓ గ్రామంలో ఇటీవల వెలుగు చూసిన నిజాలు. మండలంలో ఇలాంటి భూములపై కన్నేసిన కొందరు ఎలాగైనా చేజిక్కించుకొని కోట్ల రూపాయలు ఆర్జించాలనే దురుద్దేశంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేయడం వారికి తగదని మండల ప్రజలు అక్కడక్కడ గుసగుసలాడడం గమనార్హం.

# మీడియా ముసుగులో పైరవీలు..

- కద్దర్ చొక్కాలతో నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు...
- వివిధ పనులు చేపిస్తామని అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న వైనం..



మాడ్గుల మే 25(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కొందరు మీడియా వ్యక్తులం అంటూ చలామణి అవుతూ సామాన్య ప్రజలను బురిడీ కొట్టించడం ఆనవాయితీగా మారిందని మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే మీడియా ప్రతినిదులే సామాన్య ప్రజలను టార్గెట్ చేస్తూ వివిధ పనులు చేపిస్తామని నమ్మబలికి లక్షల రూపాయలు బురిడీ కొట్టించడంతో మీడియా వ్యవస్థకే పెను ప్రమాదమని మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.ఓ పేరున్న పత్రికలో పనిచేస్తున్నానని మిడిమిడి జ్ఞానంతో సొంత పనులు చేయని అధికారులను సైతం,మాట వినని సామాన్య ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేయడం వారి నైజాం అని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొందరు మిడిమిడి జ్ఞానంతో మీడియా రంగంలోకి ప్రవేశించి కోట్ల రూపాయలు అక్రమ సంపాదన సంపాదించాలనే దురుద్దేశంతో అక్రమ భూదందాలు, బెట్టింగ్ లపై దృష్టి సారించే యువతను రెచ్చగొట్టి అప్పులలోకి నెట్టి లేనిపోని అబండాలు వారిపై మోపి వారి ఆస్తులను కొల్లగొట్టి ప్రయత్నంలో నిమగ్నమై కోట్ల రూపాయలు దండుకునే విధంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు కోడై కూస్తుండడం గమనార్హం.

# గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారి ఆలయ చైర్మన్ కు సన్మానం...







గండిపేట్, మే 25 (నిజం చెపుతాం) చారిత్రాత్మకమైన గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ కె. చంటి బాబును స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఆషాఢ మాస బోనాల అంగరంగ వైభవంగా నిర్వహించడానికి శయాశక్తుల కృషి చేస్తానని గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కే. చంటిబాబు అన్నారు. గోల్కొండ బోనాలు ఉత్సవ కమిటీ చైర్మన్గా ఎన్నికైన చంటిబాబును ఆదివారం పలువురు స్థానిక నాయకుల తో పాటు స్థానిక ప్రజలు సన్మానించారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ప్రతి యేడు బోనాలు, చారిత్రాత్మకమైన గోల్కొండ కోట శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. జూన్ 26వ తేదీ నుంచి ఈ బోనాలు ఉత్సవాలు నెల రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ బోనాల ఉత్సవాల కోసం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని ఆయన పేర్కొన్నారు. సన్మానించిన వారిలో లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్త, సీనియర్ పాత్రికేయులు కన్నోజు సదానంద్ ప్రసాద్, నాని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్, సింగ్ జోగ్ గిరి, కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# పెండ్లి ఇంట్లో విషాదం....



మాడ్గుల మే 25 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామంలో ఓ పెండ్లి ఇంట్లో విషాదం జరిగిన ఘటన మాడ్గుల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.మాడ్గుల సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని కలకొండ గ్రామానికి చెందిన మేకల సాయిలు కుమార్తె వివాహ విందు వేడుకలకు బజాజ్ పల్సర్ టీఎస్11ఈజె1539 ద్విచక్ర వాహనం పై బయలుదేరిన ఆయన కుమారుడు గోపి,అతని స్నేహితుడు గిన్నె మహేష్ నల్గొండ జిల్లా మాల్ నుండి తిరుగు ప్రయాణంలో రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి మధ్యం దుకాణం వద్ద సడన్ బ్రేక్ వేయడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న పాల వ్యాన్ టీఎస్ 05 యుబి 7082 గల వాహనం కింద పడిపోగా గాయాలు అయినట్లు సీఐ వేణుగోపాలరావు చెప్పారు.గాయాలైన క్షతగాత్రులను మాల్ లోని పీపుల్స్ వైద్యశాలకు తరలించగా గోపి మృతి చెందినట్లు గిన్నె మహేష్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని వనస్థలిపురం అమ్మ వైద్యశాలకు తరలించినట్లు ఆయన చెప్పారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాలరావు తెలిపారు.

# తోళ్ల సత్యం మరణం కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటు..

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోళ్ళ సత్యం కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



పాలేరు, మే 25 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో గుండెపోటుతో అకాల మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వారి తాతల, తల్లిదండ్రుల నాటి నుండి కాంగ్రెస్ పార్టీ ఉగ్గుపాలతో పెరిగిన, కరుడు కట్టిన కాంగ్రెస్ వాదిగా, వారు వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసి, వారు తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, కాంగ్రెస్ పార్టీ కొరకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కొరకు ఎంతో శ్రమించి, ఇప్పటివరకు పార్టీలోనే కొనసాగుతూ అందరికీ తలలో నాలుక లాగా మెలుగుతూ, పసిపిల్లవాని నుండి పండు ముసలి అవ్వ తాత వరకు ప్రతి ఒక్కరిని నవ్వుతూ పలకరిస్తూ సుర్దేపల్లి గ్రామ ప్రజల హృదయాలలో మహోన్నతమైన స్థానాన్ని సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోళ్ళ సత్యం పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరీమణులు అనేకమంది పాల్గొని పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తోళ్ల సత్యం మరణం చాలా బాధాకరం, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, రాయబారపు గురవయ్య, అశోక్, నరేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 1.44 రోజులుగా బంద్ అయిన పబ్లిక్ రోడ్...





- 2.దేవర యమ్జల్ %ఆ% కండ్లకోయ లో ప్రజలపై దౌర్జన్యాలు, రాళ్ల దాడులు
- 3.ఇంత జరుగుతున్న పట్టించుకోని అధికారులు

సోమాజిగూడ, (ప్రెస్ క్లబ్ మే 25, (నిజం చెపుతాం) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ విలేఖరుల ఆధ్వర్యం లో జరిగిన సమావేశంలో దేవర యమ్జల్, కండ్లకోయ గ్రామ శివారు భూములకు వెళ్ళే పబ్లిక్ రోడ్ ను బంధకుంట నరసింహా రెడ్డి, కార్తీక్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి అనే వ్యక్తులు అనేకసార్లు అక్రమంగా అడ్డుకుని, ప్రశ్నించిన వారిపై రాళ్లతో, ఇష్టం వచ్చిన మాటలతో దూషిస్తూ వారిపై దాడి చేస్తున్నారని సంబధిత అధికారులకు తెలియచేసిన ఏమి ఉపయోగం లేదు, హైడ్రా అధికారులు వచ్చి రోడ్ బాగు చేసివెళ్ళిన తరువాత కూడా మళ్ళీ అదే పని, పోలీస్, మున్సిపల్ అధికారులు వచ్చినా వారిపై కూడా దాడి చేస్తున్నారు, వారిపై చర్యలు తీసుకోవాలని అడిగిన ఏమి ఉపయోగం లేకుండా పోయిందని, వచ్చివెళ్ళటం తప్ప వారు ఏమి చెయ్యట్లేదు అని, మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన, వారి ఇబ్బందిని పట్టించుకొని అధికారులపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని కోర్ట్ ఆర్డర్ వున్న ప్రయోజనం లేకుండా పోయిందని రతన్ రెడ్డి,సందీప్, సంధ్య, తదితరులు సమావేశం మాట్లాడుతూ వారి ఇబ్బందిని తెలియపలిచారు

# నిషేధిత భూములకు ప్రత్యేక పోర్టల్

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





పాలేరు, మే 25 ( నిజం చెపుతాం న్యూస్ )నిషేధిత జాబితాలోని ఆస్తులను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకువచ్చింది.ఇందుకోసం 'భూ భారతి' తరహాలో ఒక ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. అందులో నిషేధిత ఆస్తుల వివరాలు పొందుపరుస్తారు. ఒకవేళ నిషేధిత భూమిని ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేస్తే, వెంటనే హైదరాబాద్‌లోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయానికి ఆన్‌లైన్‌లో సమాచారం చేరేలా వ్యవస్థను రూపొందించారు. నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు.రాష్ట్రంలోని అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్ విధానం పూర్తి స్థాయిలో అమల్లోకి రానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తుల కొనుగోలు, విక్రయదారులు పారదర్శకంగా, అవినీతిరహితంగా, సమయం ఆదా చేసుకుంటూ మెరుగైన సేవలు పొందేలా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు దశల్లో 47 సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతోందన్నారు. ఏప్రిల్ 10న 22 కార్యాలయాల్లో ప్రారంభమైన ఈ విధానం, మే 12 నుంచి మరో 25 కార్యాలయాలకు విస్తరించామని, ఆ 47 చోట్ల దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయని, 94 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని మంత్రి వెల్లడించారు.

# తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

అల్పపీడన ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా చురుగ్గా కదులుతూ మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం, దీనికి తోడు అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రంలో వర్షాలు ఊపందుకోనున్నాయి.అల్పపీడన ప్రభావం ప్రస్తుతం మరాఠ్వాడ, దాని పరిసర ప్రాంతాలు, ఉత్తర అంతర్గత కర్ణాటక ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఈ ఆవర్తనానికి అనుబంధంగా ఉన్న అల్పపీడనం రానున్న 24 గంటల్లో నెమ్మదిగా తూర్పు వైపు కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు తెలిపారు.

# పవన్ కల్యాణ్ 'ఓజీ' రిలీజ్ డేట్ ఇదే మార్క్ చేసుకోండి

టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సినిమా విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ అధికారికంగా ప్రకటించింది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను సెప్టెంబర్ 25న దసరా పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ వార్తతో పవన్ కల్యాణ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## లక్ష్మి నరసింహ స్వామి ఆలయ పునఃనిర్మాణ కార్యక్రమ ఏర్పాట్లు



**- పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**
**- డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

పాలేరు, మే 25 ( నిజం చెపుతాం న్యూస్ )ది.25.05.2025 న యడవల్లి గ్రామంలోని పురాతన లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ పునరుద్ధరణ పనుల కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేశారు. ఈనెల 28 బుధవారం ఉదయం 8-22 నిమిషాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చే పునః నిర్మాణం నిర్వహించబడును. పునః నిర్మాణం పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. మహా అన్నదాన కార్యక్రమం కలదు. పెద్ద ఎత్తున భక్తులు అందరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, జోన్ ఇంచార్జ్ కందిమళ్ళ వీరబాబు, పసుపులేటి దేవేందర్, చెరుకుపల్లి రాంబాబు, మీగడ నాగేశ్వరరావు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 2 నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

**- ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

పాలేరు, మే 25 ( నిజం చెపుతాం న్యూస్ )రెవెన్యూ అధికారుల నియామకానికి రాత పరీక్ష, 33 జిల్లా కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు. 9చోట్ల సబ్ రిజిస్ట్రార్ తో పాటు అదనపు సిబ్బంది నియామకం. నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్ వీలైనంత త్వరలోగ్రామపరిపాలనాధికారుల సేవలు. రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలుచేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు.ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని ఉదయం 10-30 గంటల నుంచి 1-30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం నాడు మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రజలకు మెరుగైన సేవలు అందడమేగాక పారదర్శకత పెరుగుతుందని అన్నారు. అదనపు సిబ్బంది నియామకంస్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం, సూర్యాపేట,జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక పోర్టల్ నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే




క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ లో తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించడానికి రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షకు సంబంధించి దాదాపు ఐదు వేల మందికి పైగా హాజరవుతారని ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం విఆర్‌వో, విఆర్‌ఎ వ్యవస్థను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచడానికి గ్రామాలలో రెవెన్యూ సేవల పునరుద్దరణకు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే గతంలో విఆర్‌వో, విఆర్‌ఎలుగా పనిచేసిన వారిలో ఆసక్తి గల వారు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా వీరి సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

## బాలరాజు మరణం పార్టీకి తీరని లోటు...





**- దారా బాలరాజు పార్థివదేహానికి నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**
**- మల్లు భట్టి విక్రమార్క వారి సతీమణి మల్లు నందిని విక్రమార్క**

మధిర, మే 25. నిజం చెపుతాం: మధిర పట్టణంలో ఆత్కూరు గ్రామంలో మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతికి గురైన మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని దంపతులు హుటాహుటిన హైదరాబాదు నుండి మధిర చేరుకొని బాలరాజు పార్థివదేహానికి నివాళులర్పించి,కన్నీటి పర్యంతమయ్యారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మేమున్నామనే భరోసా ఇచ్చారు దారా బాలరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు, ఆయన వెంట పలువురు రాజకీయ నాయకులు మండల జిల్లా నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు

## ధారా బాలరాజు మరణం పార్టీకి తీరని లోటు





**- వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు**

బోనకల్, మే 25. నిజం చెపుతాం:దారా బాలరాజు మరణం పార్టీకి తీరని లోటు అని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. మధిర మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు ఈరోజు గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు స్పందిస్తూ.. బాలరాజు మృతి బాధాకరమని అన్నారు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా, గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టపరిచేందుకు అహర్నిశలు కృషి చేశారన్నారు,బాలరాజు మృతి మృతి పార్టీకి తీరనిలోటు అని, వారి కుటుంబానికి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ...

తంగళ్లపల్లి, మే 25, (నిజం చెపుతాం) నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ఎంతగానో అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) అన్నారు. ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన జెల్ల లక్ష్మీ - సదానందంకి ముప్పై ఐదు వేలు (35000) రూపాయల చెక్కును, లబ్ధిరాలికి స్థానిక నాయకులతో కలిసి అందచేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు, (రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు)ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోనీ)లకి కృతజ్ఞతలు తెలిపిన జెల్ల లక్ష్మీ, సదానందం కుటుంబ



సభ్యులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్యామ్, బల్ల లక్ష్మీపతి, రాచమల్ల సుదర్శన్, అడిగొప్పుల రాము, దికొండ జ్యోతి, బైరీ మౌనిక, వెంగల రూప, తాటిపాముల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## నెలకోసారి సిరిసిల్లకు వచ్చే కేటీఆర్ కు ప్రోటోకాల్ ఎందుకు

**- యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగేలా రాజు:**

తంగళ్లపల్లి, మే 25, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగేలా రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా గెలిచిన కేటీఆర్ ప్రజల మధ్యలో ఉ ఒడకుండా ఎక్కడున్నడు, కేటీఆర్ ప్రజాసౌమ్య బద్దంగా గెలవలేదు, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్ని ఆగడాలు చేసిండో అందరికీ తెలుసని కోట్ల రూపాయలు, కోటరు సీసాలు పంచి గెలిచిన మీరు ప్రజాసౌమ్యం గురించి మాట్లాడం సిగ్గుచేటని, రాజ్యాంగ బద్దంగా కేటీఆర్ గెలవ లేదు, ప్రజాసౌమ్య బద్దంగా గెలిస్తే ప్రజల్లో ఉండాలి కానీ ఫారన్ టూర్లు ఎందుకని అన్నారు. బాధ్యతలు మరిసి గాలికి తిరిగితే బాధ్యత గుర్తుచేసినా వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి. ఎన్నికల్లో పోటీ చేసి ఓడి పోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో గెలవక పోయినప్పటికీ అధికార పార్టీ నాయకుడిగా ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజల్లో ఉంటున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అండగా ఉంటే బిఆర్ఎస్ నేతల కళ్ళు మండుతున్నాయని, ప్రోటోకాల్ గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు, ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ ఆపీస్ బిఆర్ఎస్ నాయకులకు అడ్డగా మారింది, బర్డే పార్టీలకు,మందు పార్టీలకు అడ్డగా మారింది. ఏ ప్రోటోకాల్



ప్రకారం బిఆర్ఎస్ పార్టీ నాయకుల అడ్డగా మారింది ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పోటోను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పెట్టక పోవడం బాధాకరమని అన్నారు. ప్రోటోకాల్ గురించి మాట్లాడే గులాబి నేతలకు ఈ విషయంలో ప్రోటోకాల్ గుర్తుకు రాలేధా అని, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సిఎం రేవంత్ రెడ్డి పోటో పెట్టక పోతే కాంగ్రెస్ నేతలందరూ కదిలోచ్చి మేమే పెడతాం, అధికారిక కార్యక్రమాల్లో కేసీఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నప్పుడు ఎక్కడకి పోయింది ఈ ప్రోటోకాల్ ప్రజలకు అందుబాటులో లేని నాయకుడికి ప్రోటోకాల్ ఎందుకో గులాబీ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు సాయి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగురుల్లా ప్రశాంత్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు చోటు, వినోద్, శ్రీనివాస్, అనిల్, దేవదాస్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ గొప్ప నిబద్ధత గల నేత- సర్పంచ్ సతీష్ రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..మే 25... నిజం చెపుతాం న్యూస్.ప్రధాని మంత్రి మోడీ ప్రతీ నెల తన మనసులో మాటను ప్రజలతో పంచుకొనే "మన్ కీ బాత్"దూరదర్శన్ లో పచారమయ్యే కార్యక్రమాన్ని రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తన స్వగృహంలో టీవీ లో వీక్షించారు.అక్టోబర్ 3 వ తేదీ 2014 సంవత్సరమున విజయ దశమి రోజు,ప్రధాని మోడీ తన మనోగతాన్ని,తన ఆలోచనలను మన దేశ ప్రజలతో పంచుకొనే "మన్ కీ బాత్"కార్యక్రమం మొదలు పెట్టి అత్యంత విజయవంతంగా గత పది సంవత్సరములుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం నేటికి 122 ఎపిసోడ్లను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోడీని సర్పంచ్ నాగిరెడ్డి



సతీష్ రావు అభినందించారు.ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన భారత దేశంలో 100 కోట్లకు పైగా మన దేశ జనాభా ఈ కార్యక్రమాన్ని వీక్షించడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు.గొప్ప దేశ భక్తుడు, ధైర్యశాలి,దేశ ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే గొప్ప నిబద్ధత కలిగిన నేత ప్రధాని మోడీ అని సర్పంచ్ సతీష్ రావు కొనియాడారు.

# ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లో అడ్మిషన్లు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



గుంటూరు (నిజం చెపుతాం )పామిడి పట్టణంలో నీ ప్రభుత్వ ఎస్టీ, ఎస్సీ, బిసి, హాస్టల్ లో ఆవరణలో హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమవేశంనిర్వంచారు బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ హాస్టల్ కు వంద ఆడ్మిషన్లుకు అనుమతి ఉంది కాని అడ్మిషన్లు సంఖ్య వార్డెన్లు నిర్లక్ష్యం వల్ల 50%అడ్మిషన్లు పూర్తి కావడం లేదని అనంతపురం జిల్లాలో గడిచిన 2024-2025,విద్యా సంవత్సరంలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో పామిడి ఎస్సీ, హాస్టల్ లో 11,అడ్మిషన్లు గుత్తి బాయ్స్ హాస్టల్లో 18, జిల్లాలో నీ ప్రతి హాస్టల్లో 10,20,అడ్మిషన్లు కంటే భర్తీ చేయడం లేదని వార్డెన్లు నిర్లక్ష్యం వల్లే భర్తి కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వార్డెన్లు పై చర్యలు తీసుకుని వందశాతం అడ్మిషన్లు భర్తి చేసేలా చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో భాస్కర్ రాజు గోపి బాబు గోపీచంద్ విజయ్ అంజి రాము ధరణి కుమార్ చంద్రశేఖర్ భాస్కర్ రెడ్డి పాల్లోన్నారు.

# బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణం 13వ వార్డుకు చెందిన శ్రీహరి గత కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదివారం వారి నివాసానికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు.ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన చికిత్స తీసుకోవాలని అందుకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే బాధితుడికి భరోసా కల్పించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాని కొనుగోలు చెయ్యాలి..

**- మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ డిమాండ్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 (నిజం చెపుతాం)గోపాల్ పేట్ గ్రామంలో ఐకెపి సెంటర్ వద్ద తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు దాదాపు 20 రోజుల నుంచి ఐకెపి సెంటర్ల వద్ద ఉన్న ధాన్యాలు కొనుగోలు చేయడం లేదని ఈ మధ్యల కాలంలో కురిసిన అకాల వర్షాలకు చాలావరకు ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులకు గురి కావడం జరిగింది, గతంలో ఎప్పుడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక రైతులని చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని,వీలైనంత త్వరగా ధాన్యాన్ని కొలత చేసి,తరలించాలని నాయకులు, రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మన్యం నాయక్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణం 23వ వార్డుకు చెందిన శ్రీధర్ గౌడ్ కుమార్తె సాయి ప్రియ పుష్పాలంకరణ కార్యక్రమానికి ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఆడపిల్లల జీవితాల్లో ముఖ్యమైన రోజులుగా పరిగణించే రోజులను తల్లిదండ్రులు ఈ విధంగా వేడుక చేసుకోవడం వారి జీవితాల్లో మరుపురాని రోజులుగా మిగిలిపోతాయని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై విచ్చలవిడిగా వాహనాల పార్కింగ్

**- నిస్తేజంగా పోలీస్ శాఖ**
**- నిద్రావస్థలో కార్పొరేషన్ అధికారులు**





మచిలీపట్నం,మే 25, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది.అసలే ఇరుకైన రోడ్లు,దానికి తోడు భారీగా పెరిగిన వాహనాల సంఖ్య.వీటికి తోడు విచ్చలవిడిగా వాహనాల పార్కింగ్.దీనితో పట్టణ ప్రజలు అల్లాడి పోతున్నారు.ప్రధాన రహదారి,అంతర్గత రహదారులు అన్న తేడా లేదు ఎవరికీ నచ్చినట్లు, ఎవరికి తోచినట్లు వాళ్ళు తమ ఇష్టానుసారంగా వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేసుకుంటున్నారు.ముఖ్యంగా వాణిజ్యపరంగా ఉపయోగించే వాహనాలు పట్టణంలో ఎప్పుడు పడితే అప్పుడు వచ్చి పోతున్నాయి.నియమ నిబంధనలు ఉండవు, వీటీని నియంత్రించే వాళ్ళే వుండరు,దానితో ఎక్కడైనా పార్కింగ్ చేసుకుంటూ ,ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ,పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్నారు.ఇది ఇప్పటిది కాదు,కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న తంతే.పట్టణ ప్రజలకు పెద్ద తలనెప్పిగా మారింది.ఈ సమస్యను పరిష్కరించాల్సిన పోలీస్ శాఖ ,కార్పొరేషన్ అధికారులు ఏమి చేస్తున్నారు అంటే జవాబుదొరకని ప్రశ్న.పట్టణంలో కోనేరు సెంటర్ ఉదయం నుండి,రాత్రి వరకు ఎప్పుడు చూసినా రద్దీగానే కనపడుతుంది.పట్టణానికి ప్రధాన వాణిజ్య కూడలిగా వున్నది.దానికి తోడు కోనేరు సెంటర్ చుట్టు ప్రక్కల అనేక వాణిజ్య సముదాయాలు వున్నాయి.సమస్య అక్కడే ఉంది.వ్యాపారపరంగా నిత్యం సరుకులు ఎగుమతులు,దిగుమతులకోసం లారీలు,ట్రాక్టర్లు,ఆటోలు పెద్దసంఖ్యలో రోడ్లపైకి వస్తున్నాయి.అసలు సమస్య ఇక్కడే తలెత్తుతోంది.వీటికి సమయపాలన అంటూ లేదు. ఎప్పుడు పడితే అప్పుడు రోడ్లపై పార్కింగ్ చేసి,వస్తువులను దింపటం ,సరుకులను ఎక్కించటం చేస్తున్నారు.లారీలు పెద్ద వాహనాలు,ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నాయి.అలాగే ట్రాక్టర్లు,ఆటోలు రోడ్లపై ఇష్టాను సారం పెడుతున్నారు.అలాగే సరుకులు ఎక్కించటం,దించటం చేస్తున్నారు.గంటల తరబడి ఈ తంతు జరుగుతుంది.అంతవరకు ట్రాఫిక్ సమస్య తప్పటంలేదు.ప్రజలకు ఇబ్బందులు తప్పటంలేదు.మరి ట్రాఫిక్ ను నియత్రించాల్సిన పోలీసులు ఏమి చేస్తున్నారు అంటే దానికి సమాధానం లేదు.నిజమే వాహన దారులను అడ్డుకొని చలానాలు రాసే పోలీసులు కనిపిస్తారు కానీ,ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తున్న వాహనాలను మాత్రం పట్టించుకోరని ప్రజలు విమర్శిస్తున్నారు.ఎక్కడ పడితే అక్కడ వాహనాలను ఆపి మరీ చలానాలు రాయటానికి ఉత్సాహం చూపించే పోలీసులు , ఎప్పుడు పడితే అప్పుడు వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుంటే వాటిని నియంత్రించటానికి చొరవ చూపక పోవటం విస్మయం కలిగిస్తోంది.ఇక కార్పొరేషన్ అధికారులు సైతం దీనికి మినహాయింపు లేదు.మాకెందుకులే పోలీసులు చూసుకుంటారు అనుకుంటారేమో తెలియదు కానీ వీరు సైతం పట్టించు కోవడం లేదనీ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కోనేరు సెంటర్ నుండి మూడు స్థంబాల సెంటర్ వరకు,అలాగే కోనేరు సెంటర్ నుండి కోటావారి తుల్లసెంటర్,మున్సిపల్ రోడ్డు,రాజుపేట సెంటర్లతో పాటు, బెల్లం కోట్లు రోడ్డు,బొగ్గుల కోట్ల రోడ్డు,చుట్టు ప్రక్కల అంతర్గత రహదారులపై ఇష్టాను సారం అడ్డగోలుగా వాహనాలను నిలిపేస్తున్నారు.ప్రశ్నించిన వారిపై వాహనాల డ్రైవర్లు చాలా దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు అనేకం.నిర్లక్ష్యంగా మాట్లాడటం,లెక్కలేని తనంగా వ్యవహరించటం సర్వ సాధారణంగా మారిపోయింది.ట్రాఫిక్ నిభందనలు పాటించకుండా వాహనాల పార్కింగ్ చేస్తున్నా పోలీస్ శాఖ,కార్పొరేషన్ అధికారులు ఎందుకు నిమ్మకుంటున్నారని ప్రజలు నిలదీస్తున్నారు.సామాన్య ప్రజలతోపాటు,పట్టణ ప్రముఖులు సైతం దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అందులో ప్రముఖ న్యాయవాది,జనసేన పార్టీ నాయకులు లంకిశెట్టి బాలాజీ సైతం వున్నారు.అనేక సార్లు పోలీస్ శాఖ దృష్టికి తీసుకు వచ్చిన ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ పట్టణంలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తూ,అడ్డగోలుగా వాహనాలను పార్కింగ్ చేసే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అలాగే కార్పొరేషన్ అధికారులు సైతం దీనిపై దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ముగిసిన గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 (నిజం చెపుతాం)ఆదివారం వనపర్తి జిల్లాలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకటించారు.పరీక్షకు మొత్తం 97 మంది వి.ఆర్. ఒ/ వి ఆర్. ఎ లు దరఖాస్తు చేసుకోగా (90) మంది అభ్యర్థులు హాజరయ్యారు. (07)గురు గైర్హాజరయ్యారు. రెవెన్యూ గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష సరళిని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పర్యవేక్షించారు. పరీక్ష జవాబు పత్రాలను స్పెషల్ మెసెంజర్ ద్వారా ఎస్కార్ట్ తో పాటు హైదరాబాద్, జె.ఎన్.టి.యు విశ్వవిద్యాలయంకు చేరవేయాలని లైజన్ అధికారి భాను ప్రసాద్ ను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గురురాజ్,తాశీల్దార్ రమేష్ రెడ్డి,అర్.ఐ మధు, అబ్జర్వర్ సుధీర్ రెడ్డి పరీక్ష సజావుగా నిర్వహించడంలో పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

**- తెలంగాణలో బాలల పరిరక్షణ కోసం నిరంతర కృషి**
**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో బాలల పరిరక్షణ కోసం భౌతికంగా మానసికంగా సామాజికంగా భావోద్వేగంగా రక్షించడం కోసం బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సతీమణి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బండి అపర్ణతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, సభ్యురాలు బండి అపర్ణ మాట్లాడుతూ 2005 సంవత్సరంలో బాల కార్మికుల నిషేధం నియంత్రణ చట్టం 1986 లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం 2012 బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. పిల్లలకు ఆరోగ్యంగా సురక్షితమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్యా జ్ఞానం అందించడం బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల శ్రేయస్సు సమాజం యొక్క శ్రేయస్సనీ, ముఖ్యంగా బాలలను రక్షించడంతో బాటు గౌరవించాలని, వాటిని కాపాడే అధికారాలు కమిషన్ కు ఉంటాయని అని తెలిపారు. అంతేకాక వనపర్తి జిల్లాల్లో బాలలకు అందుతున్న విద్య గురించి సీతా దయాకర్ రెడ్డి తోటి సభ్యురాలు బండి అపర్ణతో అడిగితెలుసు కున్నారు. అంతేకాక ఫోక్సో చట్టం అమలు తీరు, బాధితులకు అందుతున్న పరిహారం వంటి విషయాలను ఆమె సభ్యురాలు అపర్ణతో ఏకాంతంగా రెండు గంటల పాటు జరిగిన ముఖాముఖి చర్చలో చర్చించుకున్నారు. బాలల పరిరక్షణ తెలంగాణ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎక్కడ కూడా బాలలు వెట్టిచాకిరికి గురికాకుండా బాల్య వివాహాలకు, మానసిక రుగ్మతలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బాలల పరిరక్షణ అందరు బాధ్యత అనే సంకల్పంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు బాలల హక్కులను కాలరాస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ



కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి తో పాటు రాష్ట్ర సభ్యురాలు బండి అపర్ణ జిల్లా ఎస్పి రావుల గిరిధర్ ఉన్నారు.

# మహా రెస్టారెంట్ ప్రారంభోత్సవం - ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి సోదరులు ఎనుముల తిరుపతిరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ( నిజం చెప్పుతాం) మే 25: వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై మహా రెస్టారెంట్ ను ముఖ్యమంత్రి సోదరులు ఏనుముల తిరుపతిరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో హెూటల్ రంగం అభివృద్ధిలో పతంలో కొనసాగుతుందని, అదేవిధంగా మహా రెస్టారెంట్లో రుచి, శుచి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలోబి వెల్దండ గ్రామ మాజీ సర్పంచు యన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, కాంట్రాక్టర్ శిశుపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, ఎండి రషీద్, అలీ ,పుల్లయ్య నారాయణ నాయక్, ఎర్ర శ్రీను, ముదిరాజు ముదిగొండ రమేష్, జర్నలిస్టులు పురుషోత్తం రెడ్డి, కర్ణాకర్ గౌడ్, నాగరాజు గౌడ్, బొమ్మిశెట్టి శ్రీనివాసులు , తంబాలు, గంగాధారి మల్లేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ అవుతానని చెప్పడంలేదు, అలాగని మళ్లీ వస్తానని అనడంలేదు: ధోనీ

నా భవిష్యత్ ఆట గురించి నిర్ణయం తీసుకోవడానికి నాకు ఇంకా 4-5 నెలల సమయం ఉంది. అంత తొందరేమీ లేదు. ముఖ్యంగా నా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవాలి. ఎందుకంటే, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలంటే శారీరకంగా దృఢంగా ఉండటం చాలా అవసరం. ఒకవేళ ఆటగాళ్లు తమ ప్రదర్శన సరిగా లేదని రిటైర్ అవ్వడం మొదలుపెడితే, కొందరు 22 ఏళ్లకే రిటైర్ అవ్వాల్సి వస్తుంది. ప్రస్తుతానికి నేను రాంచీ వెళ్లి, అక్కడ నా బైక్‌లపై కొన్ని రైడ్స్ ఎంజాయ్ చేస్తాను. నేను పూర్తిగా ఆపేస్తున్నానని చెప్పడం లేదు, అలాగని మళ్ళీ వస్తానని కూడా చెప్పడం లేదు.

# బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి**
**-తెలంగాణ రాష్ట్రంలో బాలల పరిరక్షణ కోసం నిరంతర కృషి**
**- మహిళల భద్రతయే పోలీసు మొదటి ప్రాధాన్యత జిల్లా ఎస్పీ**
**- బాలల సంరక్షణకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 (నిజం చెపుతాం)ఆదివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ గార్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ తో కలిసి బాలల సంరక్షణ పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్చైర్మన్, శ్రీమతి సీతాదయాకర్ రెడ్డి,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యురాలు బండి అపర్ణ గార్లు మాట్లాడుతూ.. 2005 సంవత్సరంలో బాల కార్మికుల నిషేధం నియంత్రణ చట్టం 1986 లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం 2012 బాల్య వివాహల నిషేధ చట్టం 2006 ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. పిల్లలకు ఆరోగ్యంగా సురక్షితమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్యా జ్ఞానం అందించడం బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల శ్రేయస్సు సమాజం యొక్క శ్రేయస్సనీ, ముఖ్యంగా బాలలను రక్షించడంతో బాటు గౌరవించాలని, వాటిని కాపాడే అధికారాలు కమిషన్ కు ఉంటాయని అని తెలిపారు. అంతేకాక వనపర్తి జిల్లాల్లో బాలలకు అందుతున్న విద్య గురించి సీతా దయాకర్ రెడ్డి తోటి సభ్యురాలు బండి అపర్ణతో అడిగితెలుసు కున్నారు. అంతేకాక ఫోక్సో చట్టం అమలు తీరు, బాధితులకు అందుతున్న పరిహారం వంటి విషయాలను ఆమె సభ్యురాలు అపర్ణతో ఏకాంతంగా రెండు గంటల పాటు జరిగిన ముఖాముఖి చర్చలో చర్చించుకున్నారు. బాలల పరిరక్షణ తెలంగాణ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎక్కడ కూడా బాలలు వెట్టిచాకిరికి గురికాకుండా బాల్య వివాహాలకు, మానసిక రుగ్మతలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బాలల పరిరక్షణ అందరు బాధ్యత అనే సంకల్పంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు బాలల హక్కులను కాలరాస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాటడుతూ.. బాలల




విద్యార్థినిలు భద్రత సంక్షణకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫ పోలీసులనుసంప్రదించాలని,మహిళ భద్రతయే పోలీసుశాఖ మొదటి ప్రాధాన్యతని, వనపర్తి జిల్లాలో బాలల సంరక్షణకు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏ హెచ్ టి యు.భరోసా, షీ టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ ఎంతో మందిని బాలలను సంరక్షించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.ఈ సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి తో పాటు రాష్ట్ర సభ్యురాలు బండి అపర్ణ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఉన్నారు.

## శ్రీశైలంలో ఆర్యవైశ్య సంఘం సత్రం సేవలు అభినందనీయం

**- ముఖ్యమంత్రి సోదరులు ఏనుముల తిరుపతిరెడ్డి.**



వెల్దండ (నిజం చెపుతాం )మే 25: ముఖ్యమంత్రి సోదరులు ఎనుముల తిరుపతిరెడ్డి శనివారం, కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మల్లికార్జున ఆర్యవైశ్య సంఘసత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు సత్రం డైరెక్టర్ బచ్చు రామకృష్ణ, సత్రం కార్యదర్శి బాల్స శ్రీరాములు, వెల్దండ వంగూరు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు సత్రం డైరెక్టర్లు మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి వారికి ఘన స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించి, మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున ఆర్యవైశ్య సంఘ%శీ% సత్రం సేవలను మరింత విస్తృతపరచాలని సూచించి, అభినందించారు.

## సోమవారం లైసెన్స్ డ్ సర్వేయర్లు కు శిక్షణ కార్యక్రమం



మహబూబాబాద్ మే 25 టౌన్ రిపోర్టర్( నిజం చెప్తాం న్యూస్) రేపు (అనగా) మే 26, సోమవారం జిల్లాలోని లైసెన్స్ డ్ సర్వేయర్లుకు శిక్షణ కార్యక్రమంలిఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహమూర్తి తెలిపారు అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించనున్నట్లు ఆదివారం ఒక్క ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) గుర్తింపు పొందిన సర్వేయర్లు నుండి మొదటి విడతగా (203) మందికి ఈ నెల 26 నుండి జూలై 26, వరకు (50) రోజులు ఉదయం,9 నుండి సాయంత్రం 5 వరకు తరగతులు, మధ్యాహ్నం క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఎంపికైన సర్వేయార్లు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగ కోరారు

# ఆపరేషన్ సింధూర్‌తో దేశ రక్షణ..

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 (నిజం చెపుతాం)జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాం మారణకాండకు ప్రతీకారంగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ అగ్రస్థానంలో దూసుకుపోవడాన్ని ఓర్వలేని ఇస్లామిక్ టెర్రరిస్ట్ రాజ్యాలు కుట్రపూరితంగా పెహల్గాంలో 28 మందిని ఊచ కోత కోసిన ఘటనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లామిక్ టెర్రరిస్టులకు వారికి ఆశ్రయం కల్పిస్తున్న సంస్థలను లక్ష్యం చేసుకుని ఆపరేషన్ సింధూర్ సైనిక చర్య ద్వారా మే 7 ఉదయం కేవలం 20 నిమిషాల వ్యవధిలో పౌర సమాజానికి విఘాతం కలగకుండా 9 ఉగ్రస్థావరాలను పూర్తిగా నేలమట్టం చేసి వందలాదిమంది టెర్రరిస్టులను అంతమొందించి భారతదేశ రక్షణ వ్యవస్థ యొక్క శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు వారికి మద్దతుగా నిలుస్తున్న బంగ్లాదేశ్ టర్కీ సౌదీ అరేబియా తదితర




దేశాల వాణిజ్య ఒప్పందాలను పూర్తిగా రద్దుచేసి వారి ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినేలా చేశాడని పేర్కొన్నారు. నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో తిరంగా ర్యాలీలో పార్టీలకతీతంగా విద్యార్థి యువజన కుల మరియు ప్రజా సంఘాలు రిటైర్డ్ ఆర్మీ జవాన్లు పెద్ద ఎత్తున పాల్గొని దేశ భద్రత విషయంలో దేశ జవాన్లకు నేను సైతం మద్దతుగా అంటూ తిరంగా ర్యాలీలో పాల్గొనడం ద్వారా మన ఐక్యతను పెంచారని కొనియాడారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి లోక్నాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి బి శ్రీశైలం చిత్తారి ప్రభాకర్ గౌని హేమారెడ్డి విశ్రాంత ఆర్మీ జవాన్ల సంఘం వెంకటేశ్వర్ రెడ్డి రత్నాకర్ రెడ్డి కృష్ణారెడ్డి తపస్ ఉపాధ్యాయ సంఘం అమరేందర్ రెడ్డి విష్ణువర్ధన్ చేయూత శ్రీనివాస్ రెడ్డి విశ్రాంత ఉద్యోగుల సంఘం బోయిల్ల పిచ్చయ్య సూర్యనారాయణ రామ్మూర్తి హిందూ రాష్ట్ర మహాసభ జ్యోతి రమణ బచ్చు రాము కృష్ణ గౌడ్ సామాజిక నాయకులు పోచా రవీందర్ రెడ్డి బులియన్ మర్చంట్ బంగారు అనిల్ అయ్యప్ప ఆలయ కమిటీ ముత్తు కృష్ణ గురుస్వామి స్నేక్ సొసైటీ చీర్ల కృష్ణసాగర్ మెడికల్ అసోసియేషన్ వినోద్ రామన్ గౌడ్ భాషెట్టి శీను కుమారస్వామి సుమిత్రమ్మ తిరంగా ర్యాలీ కో కన్వీనర్ కదిరే మధు ఆగపోగు కుమార్ ఎండి ఖలీల్ అశ్విని రాధ వారణాసి కల్పన మని వర్ధన్ సాగర్ బోయల రాము రాజశేఖర్ గౌడ్ ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు దిలీప్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం





**- ఒక జర్నలిస్టు గా సంఘంలో ఉన్న కుళ్ళును కడుగుతూ, మరోపక్క సమాజ సేవ చేస్తున్న దిలీప్ యాదవ్.**
**- మా రుమూల గ్రామా లలోనీ బీద ప్రజలకు బేరా సొసైటీ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించిన యాదవ్.**
**- కురవి మండలంలోని హరిదాసు తండా , బాలు తండా గ్రామపంచాయతీ లలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.**
**- అధిక సంఖ్యలో ఈ తండాలలోని ప్రజలు ఉచిత కంటి పరీక్ష శిబిర సేవలను వినియోగించుకున్నారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే25,( నిజం చెప్తా%శీ% న్యూస్)తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతుల దిలీప్ యాదవ్ మానవత దృక్పథాన్ని చాటుకున్నారు, జరలిస్ట్ గా చేస్తూనే సామాజిక కార్యక్రమాలు చేస్తుంటారు,దానిలో భాగంగానే స్థానిక చారిటబుల్ ట్రస్ట్ వారితో మాట్లాడి గ్రామపంచాయతీలో ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేశారు, భేరా సొసైటీ ఛారిటబుల్ ట్రస్ట్ వారి సహకారం తో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ వారు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం హరిదాసు తండా, బాలు తండా గ్రామ పంచాయతీలలో ఉచితంగా కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించినారు, తమ గ్రామాల్లోనే ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రామపంచాయతీ ప్రజలు పోతులూరి దిలీప్ యాదవ్ కు బేర సొసైటీ చారిటబుల్ ట్రస్ట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్ష%శీ% వ్యక్తం చేశారు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కంటి పరీక్ష శిబిర సేవలువినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష

**- 152 మంది అభ్యర్థులకు గాను 130 మంది హాజరు.**
**- పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25,( నిజం చెప్తా%శీ% న్యూస్)గ్రామ పాలన అధికారుల టెస్ట్ 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాకు సంబంధించి మహబూబాబాద్పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 152 అభ్యర్థులకు గాను 130 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. (22) మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు.

## నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్రకళ మిత్ర అవార్డు గ్రహిత గోక రామస్వామి కి ఘనంగా సన్మానం

**- నర్సంపేట వాకర్స్ అధ్యక్షులు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 25(నిజం న్యూస్)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమలాపురంలో కోనసీమ చిత్ర చిత్రకళ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన చిత్రకళ మిత్ర అవార్డు పొందిన నర్సంపేట వాస్తవ్యులు గోక రామస్వామి కి గవర్నర్ ఎలెక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ 303,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. .ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్లి మాట్లాడుతూ సమాజంలో ఎంతో సేవను అందిస్తూ, చిత్రకళ ప్రదర్శనలో అవార్డు పొందిన నర్సంపేట వాస్తవ్యులు గోక రామస్వామి ప్రతిభను గుర్తించి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలిపారు... చిత్రకళ మిత్ర అవార్డు గ్రహీత గోక రామస్వామిలి మాట్లాడుతూ నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ప్రశంసిస్తూ, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సన్మానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి స్వామి గౌడ్లి, పైడయ్య,





అహ్మద్లి ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందంలి, కోశాధికారి సంకినేని కృష్ణ సహాయ కార్యదర్శి పవిత్రన్ పృధ్విరాజ్,బిక్షపతి, పూల్ సింగ్, మోహన్, చంద్రమౌళి, అశోక్, ప్రభాకర్, గోక వినోద్ పాల్గొన్నారు.

## రాజా రామ్ మోహన్ రాయ్ జయంతి సందర్భంగా లీడ్ సేవలకు గుర్తింపు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 25(నిజం న్యూస్)భారత సాంస్కృతిక పునరుజ్జీవన పితామహుడు రాజా రామ్ మోహన్ రాయ్ 253వ జయంతి హైదరాబాద్ డెక్కన్ బ్రహ్మ సమాజ్ భవనంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో నిర్వాహకులు ప్రముఖ సంఘసంస్కర్తల దారిలో పయనిస్తూ విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న కాసుల రవికుమార్ సేవలను గుర్తిస్తూ ప్రశంసించారు. ముఖ్యఅతిథి ప్రొఫెసర్ అడప సత్యనారాయణ, బ్రహ్మ సమాజ్ బాధ్యులు కాసుల రవికుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసుల రవికుమార్ మాట్లాడుతూ బ్రహ్మ సమాజ్ ఏర్పాటు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన రాజా రామ్ మోహన్ రాయ్ జయంతి సందర్భంగా గుర్తింపును పొందడం ఎంతో గర్వకారణం అని అన్నారు . 21 శతాబ్దంలో ఇంకా పట్టిపీడిస్తున్న ఎన్నో సామాజిక రుగ్మతలకు రాజా రామ్ మోహన్ రాయ్ వంటి మహనీయులు చూపించిన బాటలో పయనించాలని అన్నారు. లీడ్ ఫౌండేషన్



నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ సమాజ్ ఆర్గనైజర్స్ అనంత్, శ్రావ్య, రవిశంకర్ మరియు వివిధ రంగాల నుండి విచ్చేసిన సామాజిక సేవకులు పాల్గొన్నారు.

# మడిపెల్లి గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**- ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ..**

తొర్రూరు మే 25(నిజం చెప్పుతాం)తొర్రూరు మండలం మడిపెల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఘన కార్యక్రమంలో భారత రాజ్యాంగ శిల్పి, మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , గ్రామ ప్రజలు, యువత, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని, సిద్ధాంతాలను మనం స్మరించుకునే సందర్భం ఇది. ఆయన అణగారిన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగ రూపకర్తగా ఆయన అందించిన విలువల బాటలోనే మనం నడవాలి, అని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపించిన దారిలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన సమానత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు..ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఉండేలా చేయడం ద్వారా యువతలో చైతన్యం పెరుగుతుంది. ఆయన ఆశయాలను తెలుసుకునేలా మారుతుంది. ఇది కేవలం ఒక విగ్రహ ఆవిష్కరణ కాదు %-% ఇది భావజాలానికి, సమానత్వం కోసం జరిగిన పోరాటానికి గౌరవం అర్పించిన ఘనకార్యం, అని యశస్విని రెడ్డి వివరించారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువతలో నాటేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మడిపెల్లి గ్రామానికి గర్వకారణం. ఆయన జీవితాన్నే ఒక ఉద్యమంగా మలచిన గొప్ప నాయకుడు. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు, అవకాశం %-% ఇవన్నీ ఆయన బలమైన చట్టాల ఫలితం, అని అన్నారు ప్రభుత్వ పథకాలను అందరికీ సమానంగా అందించాలన్నదే మా లక్ష్యం. అంబేద్కర్ చూపిన మార్గం అనుసరిస్తేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. మహిళలు, దళితులు, అణగారిన వర్గాలు అన్ని రంగాలలో ముందుకు రావాల్సిన అవసరం ఉంది.





ఇందుకు మార్గదర్శిగా అంబేద్కర్ జీవితం నిలుస్తుంది, అని ఝాన్సి రాజేందర్ రెడ్డి తెలిపారు..విగ్రహ ఆవిష్కరణ అనంతరం గ్రామస్థులు పెద్దఎత్తున ఎర్రజెండాలు, డప్పులు, కలశాలతో ఎమ్మెల్యేలను స్వాగతించి, సందడి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ యువతను, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు.

# ముగింపు దశకు చేరుకున్న సరస్వతీ పుష్కరాలు - బారులు తీరుతున్న భక్తులు



జయశంకర్ భూపాలపల్లి మే 25(నిజం న్యూస్) కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు భక్తులు బారులు తీరుతున్నారు. భక్తజనం పుణ్యస్నానాలతో త్రివేణి సంగమం కిటికిటలాడుతోంది. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు.ఆదివారం ఒక్క రోజే లక్షన్నర మంది భక్తులు కాళేశ్వరానికి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. పుష్కరాలు ముగింపు దశకు చేరుకోవడంతో భక్తుల తాకిడి మరింత పెరిగింది. భక్త జనసంద్రంగా మారిన త్రివేణి సంగమం :కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. భక్తుల పుణ్య స్నానాలతో త్రివేణీ సంగమం భక్త జన సంద్రంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పుష్కర ఘాట్‌లకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు కోటిన్నర మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారని అధికారులు వెల్లడించారు. భక్తులు సరస్వతి నదిలో పుణ్య స్నానాలు చేసి పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు సైతం వచ్చి పుష్కర స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

# తొర్రూరు పెద్దచేరువులో మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**- నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి .**

తొర్రూరు మే 25(నిజం చెప్పుతాం)తొర్రూరు పట్టణంలోని ప్రముఖ జలాశయమైన పెద్దచేరువులో జరుగుతున్న మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను ఆదివారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ పనులను వివరంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన వారు మాట్లాడుతూ, పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూరు పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. వర్షాకాలంలో వచ్చే వరద నీటిని నిల్వ చేసేందుకు ఈ ట్యాంక్ బ్యాండ్ ముఖ్య భూమిక పోషిస్తుంది' అని తెలిపారు..ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువు పరిసర గ్రామాలకు సాగునీటి వనరులు పెరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అంతేగాక, మానవ జీవనానికి అవసరమైన నీటి నిల్వలకూ ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని, వాటి వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులు ఎంతో లాభపడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు'ఇటీవలకాలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు నానాటికీ క్షీణిస్తున్నాయి. అటువంటి సమయంలో ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకోవడం అవసరం. ఈ మినీ ట్యాంక్ బ్యాండ్ ద్వారా గ్రామస్తులకు, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుంది, అని వారు వివరించారు.పనుల నాణ్యతపై అధికారులను, కాంట్రాకటర్లతో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ఆరా తీస్తున్నారు, ప్రజల పన్నుల ద్వారా వచ్చి ఖర్చవుతున్న డబ్బును అప్రయోజకంగా వాడకూడదని, ప్రతి రూపాయి విలువదాయకంగా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,



తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, చెరువుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.చివరిగా, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారిని కలుసుకుని అభినందనలు తెలిపారు. తొర్రురు పట్టణానికి నీటి సమస్యను పరిష్కరించేలా ముందడుగు వేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల ఆధ్వర్యంలో మానవహారం



తొర్రూరు మే 25 (నిజం చెప్పుతాం)వక్ఫ్ బోర్డుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ వ్యతిరేకంగా బిల్లును ప్రవేశపెట్టినందుకు ముస్లిం లా బోర్డు ఆదేశాలనుసారం ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మానవహారాన్ని చెప్పడం జరిగిందని తెలుపుతూ ఈ బిల్లు ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా ఉందని ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ బిల్లుపై పునరాలోచించాలని కోరుతూ వక్ఫ్ బోర్డ్ బిల్లును వెనక్కి తీసుకునే వరకు ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో శాంతియుత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహమ్మద్ అలీమ్, షేక్ యూసుఫ్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# జాగో లంబాడా ఛలో ఖమ్మం...ఛలో

**- గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేసిన, జాతీయ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ పవార్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్**

తొర్రూరు మే 25 (నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లాకి తొర్రూర్ పట్టణానికి చెందిన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాటోత్ బాలు నాయక్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ. ఈరోజు తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో చలో ఖమ్మం గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది. తేది: 08.06.2025 ఆదివారం రోజున, సమయం: ఉదయం గం.11:00 ని. లకు, వేదిక:- ఐఎంఏ హాల్, పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా, ఖమ్మం. జరుగనున్న మీటింగ్ కి సంబంధించి ది.25.05.2025న సంఘ సమావేశంలో నంగారాభేరి %-% లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) .తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, కరపత్రం ఆవిష్కరణ చేసినారు. వారు మాట్లాడుతూ.తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి.గొర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి. ఎస్టిల 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి. ఎస్టిల రిజర్వేషన ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి.శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్ఛిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినం గా ప్రకటించాలి.గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు మరియు లావణి భూములకు పట్టాలు ఇవ్వాలి.ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ . జీవో ఎంఎస్ నెంబర్18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.మైదాన ప్రాంతంలో ఎస్టి (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి.నూతనంగా ఏర్పాటైన ఎస్టి తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి.ఎస్టిల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి. ఎస్టిల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి.ఎస్టి లకోసం కేటాయించబడి పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి.నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం




ఉద్యోగాల భర్తీ చేయాలి. నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి. పై డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రార్థన. ఈ కార్యక్రమంలో నంగారాభేరి జిల్లా నాయకులు మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జాటోత్ రవీందర్ నాయక్, మండల నాయకులు భూక్య కిషోర్ నాయక్, దిలీప్ నాయక్, కుశాల్ నాయక్, బాలు నాయక్, జాటోత్ రాములు నాయక్, సురేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ మండలంలో నకిలీ విత్తనాల హల్ చల్

**- 39 నకిలీ విత్తన ప్యాకెట్లు స్వాధీనం.**

**- అమాయక ప్రజలు రైతులే టార్గెట్ గా విత్తనాలు అమ్ముతున్న వ్యక్తులు.**

**- ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్.**



బోథ్ - మే 25 :-నకిలీ విత్తనాలను ఆదిలాబాద్ జిల్లాలో పూర్తిగా అరికట్టేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పడి ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తుందని అందులో భాగంగానే అంటే 24.05.2025 సాయంత్రం 7.00 గంటలకు, భగత్ రమేశ్ కుమార్ ఎస్/ఓ. భగత్ నామదేవ్, వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: మండల వ్యవసాయ అధికారి, చిరునామా: ఆర్ %ఆ% బి గెస్ట్ హౌస్, విద్యానగర్, ఆదిలాబాద్ నివాసమైన వారు ఇచ్చట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా 24.05.2025 మధ్యాహ్నం 5.00 గంటల సమయంలో విశ్వసనీయమైన సమాచారం ఆధారంగా పోలీసు శాఖ బృందం జాధవ్ గజానంద్ ఇంటిపై దాడి నిర్వహించగా, అక్కడ తొమ్మిది తిలక్ 5జీ నకిలీ విత్తన ప్యాకెట్లు కనుగొన్నారు. నకిలీ విత్తనాల విక్రయంపై అడగగా, జాధవ్ గజానంద్ నకిలీ విత్తనాలు కోకస్మన్నూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు విక్రయించినట్లు వెల్లడించారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం:మే.25.(నిజం చెపుతాం)బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో సమ్మక్క-సారలమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీసమేతంగా హాజరై నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.అనంతరం గుడి పూజారి ఇమ్మడి సురేష్ స్వామి ద్వారా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య-లక్ష్మీ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం సింగారం-2 కాలనీలో జరుగుతున్న గ్రామ దేవత



సవర్ లచ్చమ్మ పండుగకు హాజరై దేవతను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ను, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ని శాలువా తో ఘనంగా సన్మానించారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఉన్నారు...ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జలకంటి సీతారాంరెడ్డి, చెరుకుపల్లి నాగమణి నరసయ్య, వేల్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్,కారుబోతుల రామ్మూర్తి, కొలిపాక రవి, బానోతు రాజు, ఉదయ్, భద్రయ్య ధనసరి, పసుపులేటి సతీష్,



ఉన్నా రామయ్య, నిమ్మగడ్డ శివ, సతీష్, పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ వచ్చేస్తోన్న ఎన్‌టీఆర్ బేబీ కిట్..

మొదటిపేజీ తరువాయి..

– సర్వత్రా హర్షంఇటీవలే పథకం కోసం నిధుల మంజూరువచ్చే నెల నుంచి ప్రభుత్వాసుపత్రుల్లో పథక అమలుకు కార్యాచరణఎన్‌టీఆర్ బేబీ కిట్‌లో రూ. 1410 విలువ చేసే 11 రకాల వస్తువులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో బిడ్డలను ప్రసవించే మహిళలు, శిశువుల రక్షణ కోసం గతంలో అమలు చేసిన పథకాన్ని ఏపీలోని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభిస్తోంది. బాలింతలకు మళ్లీ ఎన్‌టీఆర్ బేబీ కిట్లను అందజేయడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. దీంతో వచ్చే నెల నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ పథకం మొదలవుతుందని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, జిల్లా ఆసుపత్రుల్లో ఏటా వేలాది కాన్పులు జరుగుతాయి. ఎన్‌టీఆర్ బేబీ కిట్లు మళ్లీ ఇవ్వడం వల్ల పుట్టిన పిల్లలకు మంచి జరుగుతుంది.టీడీపీ ప్రభుత్వం 2016 జులైలో ఎన్‌టీఆర్ బేబీ కిట్ల పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది. అయితే, 2019లో వైసీపీ సర్కారు ఈ పథకం పేరును డాక్టర్ వైఎస్ఆర్ బేబీ కిట్లుగా మార్చింది. ఏడాది పాటు ఇచ్చి ఆ తర్వాత ఆపేసింది. దాదాపు నాలుగేళ్లుగా ఈ పథకం నిలిచిపోవడంతో ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు చేసుకున్న లక్షలాది మంది మహిళలు లబ్ధి పొందలేకపోయారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు పెంచాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని మళ్లీ మొదలుపెడుతున్నారు. దీంతో సర్వాత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఎన్‌టీఆర్ బేబీ కిట్‌లో రూ. 1410 విలువ చేసే 11 రకాల వస్తువులు ఇక, రూ. 1410 విలువ చేసే ఎన్‌టీఆర్ బేబీ కిట్‌లో 11 రకాల వస్తువులు ఉంటాయి. చిన్నారికి దోమతెరతో కూడిన బెడ్, బేబీ డ్రస్, బేబీ సబ్బు, పౌడర్, బేబీ ఆయిల్, బొమ్మ, న్యాప్‌కిన్, టవల్స్, వాటర్ ప్రూఫ్ కాట్ షీట్, బేబీ షాంపూ, తల్లి చేతులు శుభ్రం చేసుకోవడానికి ద్రావణం ఉంటాయి. వీటి విలువ రూ. 1410గా ప్రభుత్వం నిర్ణయించిందని అధికారులు చెప్పారు. ఈ పథకం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు పెరుగుతాయని సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి అన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఒక డీఏ విడుదలపై సర్కార్ యోచన

మొదటిపేజీ తరువాయి..

అంతేకాకుండా, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఇతర బకాయిలు, పదవీ విరమణ చేసిన వారికి అందాల్సిన ప్రయోజనాలను కూడా ప్రభుత్వం అదే రోజు చెల్లించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు, ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకంగా ఒక నూతన ఆరోగ్య పథకాన్ని కూడా ఆవిర్భావ దినోత్సవం నాడు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ముగ్గురు ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ కమిటీ పలుమార్లు ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమై వారి నుంచి వినతులు స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించింది. ఉద్యోగులు ప్రస్తావించిన కొన్ని ప్రధాన డిమాండ్లకు కమిటీ సానుకూలంగా స్పందించి, వాటిని ఆమోదించినట్లు ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొంటున్నారు.ఈ కమిటీ ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై, తమ సిఫార్సులతో కూడిన నివేదికను అందజేయనున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఈ నివేదికను ఆమోదించిన అనంతరం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఈ అంశాలపై అధికారికంగా ప్రకటన విడుదల చేస్తారని ఉద్యోగ సంఘాల వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న వెలువడనున్న ఈ ప్రకటనల కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# బెంగళూరులో మొదటి కొవిడ్ మరణం..

మొదటిపేజీ తరువాయి..

## - కర్ణాటకలో స్వల్పంగా పెరుగుతున్న కేసులు

బెంగళూరు నగరంలో చాలా కాలం తర్వాత మళ్లీ కరోనా మరణం నమోదైంది. శనివారం 85 ఏళ్ల వృద్ధుడు కొవిడ్ కారణంగా మృతి చెందినట్లు కర్ణాటక ఆరోగ్య శాఖ అధికారికంగా ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా గత 24 గంటల్లో 108 మందికి కరోనా పరీక్షలు చేయగా, ఐదుగురికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో ప్రస్తుతం కర్ణాటకలో మొత్తం 38 యాక్టివ్ కేసులు ఉన్నాయి. వీరిలో 32 మంది బెంగళూరు నగరంలోనే చికిత్స పొందుతున్నారు.రాష్ట్రంలో కరోనా కేసుల స్వల్ప పెరుగుదలపై ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు స్పందించారు. "ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది చాలా సాధారణ పరిస్థితి. గత 15 రోజులుగా కొవిడ్ కేసుల సంఖ్య స్వల్పంగా పెరిగింది" అని ఆయన శనివారం బెంగళూరులో మీడియాకు తెలిపారు. తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నవారు, ముఖ్యంగా ఆసుపత్రులలో ఉన్నవారు తప్పనిసరిగా కొవిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, గర్భిణులు, పిల్లలు రద్దీ ప్రదేశాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, వీలైతే మాస్కు ధరించాలని సలహా ఇచ్చారు. అయితే, మాస్కు ధరించడం తప్పనిసరి కాదని, ప్రయాణాలపై ఎలాంటి ఆంక్షలు లేవని స్పష్టం చేశారు."కరోనా వైరస్ ఇప్పుడు మన వ్యవస్థలో ఒక భాగంగా మారిందని, ఇతర వైరస్‌ల మాదిరిగానే దీన్ని పరిగణించాలని" మంత్రి దినేష్ గుండూరావు అన్నారు. తీవ్రమైన లక్షణాలు కనిపించనంత వరకు భయపడాల్సిన పనిలేదని, ప్రజలు సాధారణ జీవనం కొనసాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటివి కరోనాతో పాటు ఇతర వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడతాయని ఆయన వివరించారు.

# బలగం' నటుడు జీవీ బాబు కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

ప్రముఖ రంగస్థల కళాకారుడు, 'బలగం' సినిమా నటుడు జీవీ బాబు కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందారు. జీవీ బాబు మృతి పట్ల బలగం దర్శకుడు వేణు విచారం వ్యక్తం చేశారు. జీవీ బాబు మరణం పట్ల సంతాపం తెలిపారు. ఆయన మొత్తం జీవితం నాటకరంగంలోనే గడిపారని, జీవీ బాబును బలగం సినిమా ద్వారా తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసే భాగ్యం తనకు దక్కిందని వేణు అన్నారు. ఇక, బాబు మృతి గురించి తెలుసుకున్న సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. కాగా, రెండేళ్ల క్రితం విడుదలైన 'బలగం' సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఇందులో భాగమైన నటీనటులందరికీ మంచి పేరు వచ్చింది.

# మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ ఆరోపణలపై విచారణ చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి..

మేము వారిని గౌరవిస్తాము, వృద్ధికి సమాన అవకాశాలను అందిస్తాము. మా భూమి నుంచి వచ్చిన గొప్ప నాయకులలో రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి కొందరు మహిళలు ఉన్నారు. ఒక ఆడపిల్ల తండ్రిగా, ఏ స్త్రీ లేదా అమ్మాయి ఇలాంటి భయంకరమైన అనుభవాలను ఎదుర్కోకూడదని నేను కోరుకుంటున్నాను. మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తునకు డిమాండ్ చేస్తున్నాను" అని కేటీఆర్ తన పోస్టులో రాసుకొచ్చారు.కాగా, మిల్లా మాగీ వ్యక్తిగత మరియు నైతిక కారణాలను చూపుతూ పోటీల నుండి వైదొలగి, స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆమె బ్రిటిష్ టాబ్లాయిడ్ 'ది సన్'తో మాట్లాడుతూ, పోటీల వాతావరణం "ఒక లక్ష్యంతో కూడిన అందం" అనే తన అంచనాలకు అనుగుణంగా లేదని పేర్కొన్నారు. రోజంతా, అల్పాహారం సమయంలో కూడా మేకప్‌తో, బాల్ గౌన్‌లలోనే ఉండాలని పోటీదారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. "పోటీలకు ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతగా మధ్యవయస్కులైన పురుషులతో సోషల్ కలవాలని కోరినప్పుడు అసలు సమస్య మొదలైంది" అని 'ది సన్' పత్రికకు మిల్లా మాగీ వివరించినట్లు సమాచారం.అయితే, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ మరియు సీఈఓ జూలియా మోర్లీ ఈ ఆరోపణలను ఖండించారు. మిల్లా మాగీ తల్లి అనారోగ్యం కారణంగా కుటుంబ అత్యవసర పరిస్థితి ఏర్పడిందని, అందుకే పోటీ నుండి వైదొలగాలని అభ్యర్థించారని తెలిపారు. "మిల్లా పరిస్థితికి మేము సానుభూతితో స్పందించి, పోటీదారురాలి శ్రేయస్సు మరియు ఆమె కుటుంబానికి ప్రాధాన్యతనిస్తూ వెంటనే ఆమెను ఇంగ్లాండ్‌కు తిరిగి పంపడానికి ఏర్పాట్లు చేశాం. దురదృష్టవశాత్తు, కొన్ని యూకే మీడియా సంస్థలు మిల్లా మాగీ భారతదేశంలో తన అనుభవం గురించి చేసినట్లుగా తప్పుడు మరియు పరువు నష్టం కలిగించే ప్రకటనలను ప్రచురించినట్లు మా దృష్టికి వచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి మరియు మాతో ఆమె గడిపిన వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయి" అని జూలియా మోర్లీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఢిల్లీలో కుంభవృష్టి.. రోడ్లు జలమయం, విమానాల దారి మళ్లింపు

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో కుంభవృష్టి.. రోడ్లు జలమయం, విమానాల దారి మళ్లింపు

దేశ రాజధాని ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) ఈ తెల్లవారుజామున భారీ వర్షం, ఈదురుగాలులు, ఉరుములతో అతలాకుతలమైంది. వేసవి తాపం నుంచి ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, నగరంలో జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడం, విమాన సర్వీసులు ఆలస్యం కావడం వంటి తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి.

విమాన సేవలకు అంతరాయం

ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బలమైన ఈదురుగాలులు, కుండపోత వర్షం కారణంగా వందకు పైగా విమాన సర్వీసులపై ప్రభావం పడింది. శనివారం రాత్రి 11:30 గంటల నుంచి ఆదివారం తెల్లవారుజామున 4:00 గంటల మధ్య సుమారు 49 విమానాలను దారి మళ్లించినట్లు విమానాశ్రయ అధికారులు ఆదివారం తెలిపారు. రాత్రిపూట ఏర్పడిన అంతరాయాల వల్ల విమాన కార్యకలాపాలు ఇంకా ప్రభావితమవుతున్నాయని ఢిల్లీ విమానాశ్రయం తాజాగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులు తమ విమాన స్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, తాజా సమాచారం కోసం సంబంధిత విమానయాన సంస్థలతో టచ్‌లో ఉండాలని సూచించింది.

నగరం జలవిలయం

భారీ వర్షం కారణంగా ఢిల్లీలోని అనేక రోడ్లు, అండర్‌పాస్‌లు జలమయమయ్యాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విమానాశ్రయం వైపు వెళ్లే అండర్‌పాస్‌లో నీరు నిలిచిపోవడంతో పలు వాహనాలు అక్కడే ఆగిపోయాయి. ఢిల్లీని విమానాశ్రయంతో కలిపే ప్రధాన అండర్‌పాస్ రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా నీటితో నిండిపోయింది. ఫలితంగా, డజన్ల కొద్దీ వాహనాలు నీట మునిగి దెబ్బతిన్నాయి. మింటో రోడ్డు ప్రాంతంలో కుండపోత వర్షానికి ఒక కారు పూర్తిగా నీట మునిగిపోయిన దృశ్యాలను ఏఎన్ఐ వార్తా సంస్థ పంచుకుంది.

వర్షపాతం.. గాలుల వివరాలు

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తాజా సమాచారం ప్రకారం శనివారం అర్ధరాత్రి 2 గంటలకు సఫ్దర్‌జంగ్ (విమానాశ్రయం) వద్ద గరిష్ఠంగా గంటకు 82 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ఆ తర్వాత ప్రగతి మైదాన్‌లో గంటకు 76 కిలోమీటర్ల వేగంతో గాలులు నమోదయ్యాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయం (ఉత్తర ఢిల్లీ) వద్ద అత్యల్పంగా గంటకు 37 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినట్లు అధికారులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజాము నాటికి సఫ్దర్‌జంగ్‌లో 81 మిల్లీమీటర్లు, పాలంలో 68 మి.మీ, పూసాలో 71 మి.మీ, మయూర్ విహార్‌లో 48 మి.మీ వర్షపాతం నమోదైంది. నగరంలోని అనేక ఇతర ప్రాంతాల్లో 5 నుంచి 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# పాకిస్థాన్ ఒక విఫల రాజ్యం.. అది ఉగ్రవాదానికి అడ్డా

మొదటిపేజీ తరువాయి..

బహ్రెయిన్‌లో ఎంపీ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని భారత అఖిలపక్ష బృందం నిన్న బహ్రెయిన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రముఖులతో జరిగిన సమావేశంలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు."గత కొన్నేళ్లుగా భారత్ ఎదుర్కొంటున్న ఉగ్రవాద ముప్పు గురించి ప్రపంచానికి తెలియజేయడానికే మా ప్రభుత్వం మమ్మల్ని ఇక్కడికి పంపింది. దురదృష్టవశాత్తు ఈ ఉగ్రవాదం వల్ల మేం ఎంతోమంది అమాయకుల ప్రాణాలను కోల్పోయాం. ఈ సమస్యకు పాకిస్థాన్ మూల కారణం. ఆ దేశం ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడం ఆపేంత వరకు ఈ సమస్య పరిష్కారం కాదు" అని ఒవైసీ స్పష్టం చేశారు.ప్రతి భారతీయుడి ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని ఒవైసీ తెలిపారు. "పాకిస్థాన్ మరోసారి ఇలాంటి దుస్సాహసానికి పాల్పడితే వారు ఊహించని దానికంటే తీవ్రమైన ప్రతిస్పందన ఉంటుంది" అని హెచ్చరించారు. తీవ్రమైన కవ్వింపు చర్యలు ఎదురైనా భారత్ ఎప్పుడూ సంయమనం పాటిస్తూ వస్తోందని గుర్తుచేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ ఉగ్రవాదం సృష్టిస్తున్న మానవ విషాదాన్ని ఆయన వివరించారు. "ఆరు రోజుల క్రితం పెళ్లయిన మహిళ ఏడో రోజే వితంతువుగా మారింది. రెండు నెలల క్రితం వివాహమైన మరో మహిళ కూడా ఈ దాడిలో తన భర్తను కోల్పోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. "మా రాజకీయ అభిప్రాయాలు వేరైనా, దేశ సమగ్రత విషయంలో మేమంతా ఒక్కటే. ఈ విషయాన్ని మా పొరుగు దేశం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి" అని ఒవైసీ అన్నారు.భారతదేశానికి తన పౌరులనే కాకుండా, దేశంలో నివసించే ప్రతి ఒక్కరి భద్రతను కాపాడటానికి కావలసిన శక్తిసామర్థ్యాలున్నాయని ఒవైసీ నొక్కిచెప్పారు. "పాకిస్థాన్ లాంటి విఫల రాజ్యం నుంచి వస్తున్న అన్ని రకాల ముప్పులను మన వాయు రక్షణ వ్యవస్థలు, సాంకేతిక పరిజ్ఞానం సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి" అని ఆయన తెలిపారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులను అరికట్టేందుకు అంతర్జాతీయ సహకారం చాలా అవసరమని ఒవైసీ పేర్కొన్నారు. బైజయంత్ పాండా నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందంలో ఒవైసీతో పాటు గులాం నబీ ఆజాద్, బీజేపీ ఎంపీలు నిషికాంత్ దూబే, ఫాంగ్నాన్ కొన్యాక్, ఎన్‌జేపీ ఎంపీ రేఖా శర్మ, ఎంపీ సత్నామ్ సింగ్ సంధు, రాయబారి హర్ష్ ష్రింగ్లా తదితరులు ఉన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్పందన, సీమాంతర ఉగ్రవాదంపై దేశం సాగిస్తున్న పోరాటం గురించి అంతర్జాతీయ భాగస్వాములకు వివరించడమే ఈ బృందం పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ బృందం సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా దేశాల్లో పర్యటించనుంది. ఉగ్రవాదంపై భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని స్పష్టం చేయడం, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడం ఈ పర్యటన లక్ష్యాల్లో భాగం.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ కీలక సమావేశం

మొదటిపేజీ తరువాయి..

పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, రాబోయే కార్యక్రమాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడిందిఇటీవల ఎమ్మెల్సీ కవిత, తన తండ్రి కేసీఆర్‌కు రాసిన అంతర్గత లేఖ బయటకు రావడం, ఆ తర్వాత ఆమె మీడియా సమావేశంలో "కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి" అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లోనూ, రాజకీయంగానూ తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ లేఖ, కవిత వ్యాఖ్యలు, తదనంతర పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ ను కేటీఆర్ కలవడం ప్రాధాన్యంత సంతరించుకుంది. పార్టీలోని ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణపై వీరిద్దరూ సమీక్షించుకున్నట్లు సమాచారం.మరోవైపు, జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఏ విధంగా నిర్వహించాలనే దానిపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. కాగా, కేటీఆర్ ఈ నెల 28వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 1న అక్కడ నిర్వహించే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో, అమెరికా పర్యటనకు ముందే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకే కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

# తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో టీజీ ఈసెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలక్రిష్ణ రెడ్డి విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మెకానికల్ ఇంజినీరింగ్‌లో పోతుగంటి కార్తిక్, సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో శ్రీకాంత్, ఫార్మసీలో ఐలి చందన, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కల్లే రేవతి, బీఎస్సీ మ్యాథ్స్‌లో సంతోష్ కుమార్, మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో తోట సుబ్రహ్మణ్యం, కెమికల్ ఇంజినీరింగ్‌లో లెంక తేజ సాయి, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో కాసుల శ్రావణి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో రాపర్తి చందన, మైనింగ్ ఇంజినీరింగ్‌లో కుర్మ అక్షయ మొదటి ర్యాంకు సాధించారు.కాగా, టీజీ ఈసెట్ పరీక్ష మే 12న జరగగా... 18,998 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈసెట్లో వచ్చిన ర్యాంకు ఆధారంగా పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమేటిక్స్) అభ్యర్థులకు 2025-26 విద్యా సంవత్సరంలో బీటెక్, బీఈ, బీఫార్మసీ కోర్సుల్లో నేరుగా రెండో ఏడాదిలో ప్రవేశాలు కల్పించనున్నారు.

# దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం..

## - సంభందించిన వ్యవస్థలు భ్రష్టు పట్టిస్తున్న వైనం....

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా): వాళ్లు దేవాదాయ శాఖ అధికారులు కాదు,సొంత ఆదాయ శాఖ అధికారులు... విలువలతో కూడిన ఉద్యోగంలో ఉంటూ ధర్మాదాయ శాఖకు గండికొడుతూ, అందులో పనిచేసే వారి జీత భత్యాలకు గండి కొడుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏ ఒక్క నెలా కూడా క్రమం తప్పకుండా జీతాలు మాత్రం తీసుకుంటూ హిందూ దేవాలయాలను భ్రష్టు పట్టిస్తున్నారని కాకినాడ జిల్లా, పెదపూడి మండలం కాండ్రేగుల



గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది,టీడీపీ సీనియర్ నాయకులు శ్రీపాద రవికుమార్ పేర్కొన్నారు. కాండ్రేగుల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర ( తీర్థం ) జరిగి రెండు నెలల కాలం గడిచిందని, ఆ నెల రోజుల పాటు ఎంతో కష్టపడి ఊరంతా గరగలతో పాటు తిరుగుతూ డప్పులు కొట్టిన వారికి ఇవ్వవలసిన నెల రోజుల కిరాయి రమారమి %=౦% 70, 000/- ఈ నాటికి కూడా ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఎంతో కష్టపడి రాత్రి వేళ డప్పులు కొట్టిన దళితులు అంటే దేవాదాయ శాఖ వారికి అంత లోకువగా, చులకనగా చూస్తారా..? అంటూ ఆయన పేర్కొన్నారు. కాండ్రేగుల నూకాలమ్మ తల్లి కమిటీ స్థానిక సభ్యులు




ఇష్టా రాజ్యంగా వ్యవహారిస్తున్నారని ఆయన తెలిపారు. సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు అగమ్య గొచరంగా వ్యవహారిస్తున్నారని పేర్కొన్నారు. దళితులు అంటే అంత చులకన అని ఆయన ప్రశ్నించారు. అలాంటి భావనతో కనుక దేవాదాయ శాఖ అధికారులు ఉంటే అది ఏమాత్రం మంచి పద్ధతి కాదని శ్రీపాద రవి కుమార్ పేర్కొన్నారు. ఈ విషయమై దేవాదాయ శాఖ జిల్లా అధికారులు స్పందించి,దళిత సోదరులకు ఇవ్వవలసిన సొమ్ములు ఇప్పించాలని ఆయన కోరారు.